


మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 138 - సోమవారం - 5 జనవరి 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 13 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



# జల జగడం

- ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదం
- ఎక్కువ వాటా కావాలని తెలంగాణ, గతంలో నిర్ణయించిన విధంగానే నీటి పంపిణీ జరగాలని ఏపీ వాదన
- కొత్త కొత్త మలుపులు తిరుగుతున్న నీటి పంచాయతీలు

**అమరావతి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి ఇప్పటికే పదేళ్లు దాటుతున్నా, నదీ జలాల వివాదాలు మాత్రం ఇంకా తీరని సమస్యగానే కొనసాగుతున్నాయి. రాష్ట్ర విభజన జరిగి మరో ఆరు నెలల్లో పన్నెండేళ్లు పూర్తవుతున్నా, నీటి పంచాయతీలు మాత్రం కొత్త కొత్త మలుపులు తిరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గోదావరి, కృష్ణా నదీ జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మధ్య పోరు తీవ్రంగా సాగుతోంది. ఈ వివాదాలు కేవలం సాంకేతిక అంశాలకే పరిమితం కాకుండా, రాజకీయ సెంటిమెంట్‌గా మారడంతో పరిష్కారం మరింత క్లిష్టంగా తయారైంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలు కొత్త నీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టాయి. పెరుగుతున్న జనాభా, సాగునీటి అవసరాలు, తాగునీటి డిమాండ్, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ కలిసి కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి దారితీస్తున్నాయి. అయితే కొత్త ప్రాజెక్టులు కట్టాలంటే నికర జలాలు ఎంత, మిగులు జలాలు ఎంత, సముద్రంలో వృథాగా కలిసే నీరు ఎంత అన్నది స్పష్టంగా తేలాల్సి ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కుదిరిన వాటా నిష్పత్తులను పక్కనపెట్టి తెలంగాణ తనకు ఎక్కువ వాటా కావాలని కోరుతుండగా, గతంలో నిర్ణయించిన విధంగానే నీటి పంపిణీ జరగాలని ఏపీ వాదిస్తోంది. ఏపీ వాదన ప్రకారం, దిగువ రాష్ట్రంగా ఉన్న కారణంగా సముద్రంలో కలిసే వృథా నీటిని వినియోగించుకునే హక్కు తమకుందని చెబుతోంది. అదే ఆధారంగా బనకచర్ల వంటి కొత్త ప్రాజెక్టులను నిర్మించాలని భావిస్తోంది. కానీ తెలంగాణ మాత్రం దీనిని పూర్తిగా తిరస్కరిస్తోంది. తమ రాష్ట్రంలో కూడా ప్రాజెక్టులు నిర్మిస్తే మిగులు నీరు ఎంత ఉందో తేలుతుందని, సముద్రంలో కలిసే నీటిలో కూడా తమ వాటా ఉందని తెలంగాణ అభిప్రాయం.కృష్ణా జలాల విషయానికి వస్తే విభజన తర్వాత ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం వాటా కేటాయించారు. అయితే తెలంగాణ దీనిని అంగీకరించకుండా 50-50 శాతం పంపిణీ కావాలని డిమాండ్ చేస్తోంది. మరోవైపు శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటి వినియోగంపై స్పష్టమైన నియమాలు లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని ఎక్కువగా వినియోగించడం వల్ల ఏపీలో సాగునీటి అవసరాలు దెబ్బతింటున్నాయని ఆరోపణలు ఉన్నాయి.గోదావరి జలాల విషయంలో ఏపీకి 65 శాతం, తెలంగాణకు 35 శాతం వాటాలు నిర్ణయించారు. పోలవరం కారణంగా ముంపు ప్రాంతాలు పెరుగుతాయని తెలంగాణ అభ్యంతరం తెలుపుతుండగా, ఇది జాతీయ ప్రాజెక్ట్ అని కేంద్రం ద్వారా నిర్మాణం జరుగుతోందని ఏపీ సమాధానం ఇస్తోంది. బనకచర్ల ప్రాజెక్ట్‌ను నల్లమల సాగర్ గా పేరు మార్చి కొత్త డీపీఆర్ పంపినా, దానిపైనా అభ్యంతరాలు కొనసాగుతున్నాయి. ఈ వివాదాల మధ్య కోర్టు కేసులు, గ్రీన్ ట్రిబ్యునల్ స్టేలు కారణంగా ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయి. అంచనా వ్యయాలు పెరుగుతుండగా, రైతులు నీటి హక్కులు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. సెంట్రల్ వాటర్ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో ఏర్పడిన ఈ కమిటీకి రెండు రాష్ట్రాల అధికారులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ నివేదిక ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న ఆశ ఉన్నా, రాజకీయ సెంటిమెంట్లు అడ్డంకిగా మారతాయా అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. ఏదేమైనా కేంద్ర జోక్యంతో అయినా ఈ జల జగడాలకు ముగింపు పడాలని ప్రజలు కోరుకుంటున్నారు.






# భోగాపురంలో... తొలి విమానం

- ▸▸ టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ విజయవంతం
- ▸▸ విమానంలో ప్రయాణించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్
- ▸▸ ఉత్తరాంధ్ర కు అంతర్జాతీయ ఖ్యాతి
- ▸▸ నవ్యాంధ్ర అభివృద్ధిలో మరో మైలురాయి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం
- ▸▸ మాదే క్రెడిట్ అంటున్న టీడీపీ,వైసిపి

మిగతా 2




అమరావతి/విజయనగరం : విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ తదితరులు ప్రయాణించారు. అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయినట్లు నిర్మాణ సంస్థ జీఎంఆర్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని జూన్ 26న అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయవంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.పునాది వేశాం : జగన్ విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు. "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని జగన్ వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజీ పడేది లేదు

- పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం
- సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం
- గోదావరి జలాల్లో తమ వాటా కోసం న్యాయపోరాటానికి సిద్ధం
- ముంబైలో సీనియర్ న్యాయవాదితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ భేటీ
- అక్రమ విస్తరణ పనులు ఆపాలని పిటిషన్‌లో విజ్ఞప్తి
- ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు నిలిపేయాలని కోరిన తెలంగాణ



**హైదరాబాద్ :** గోదావరి నదీ జలాల్లో తమకు దక్కాల్సిన వాటా విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులను తాము అంగీకరించలేది లేదంటూ, సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయ నిపుణులతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టును వ్యతిరేకించేందుకు న్యాయపరమైన చర్యలను తెలంగాణ ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో భేటీ అయ్యారు. కోర్టులో రాష్ట్రం తరఫున సమర్థవంతమైన, బలమైన వాదనలు వినిపించాలని వారు న్యాయ నిపుణులను కోరారు. అవసరమైన అన్ని పత్రాలు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం కార్యాలయం అప్రమత్తం చేసింది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా పోలవరం ప్రాజెక్టును బనకచర్ల లేదా నల్లమల సాగర్‌తో అనుసంధానించే విస్తరణ పనులను ఏపీ ప్రభుత్వం చేపడుతోందని పిటిషన్‌లో ఆరోపించింది. ఈ పనులను తక్షణమే ఆపాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని కోరింది. ఆమోదించిన అసలు డిజైన్ ప్రకారమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరగాలని స్పష్టం చేసింది.తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నల్లమల సాగర్ ప్రాజెక్టు నివేదికలను పరిశీలించడాన్ని కూడా పిటిషన్‌లో తప్పుబట్టింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించి ఏపీ ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేస్తోందని, ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, ఆర్థిక సహాయం నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ పిటిషన్ త్వరలో సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.

## ఐఏఎస్ క్రికెట్ టోర్నీలో అల్లూరి జిల్లా కలెక్టర్ టీమ్ 'క్లీన్ స్వీప్'

- విశాఖ వేదికగా హోరాహోరీగా సాగిన 2025 క్రికెట్ టోర్నమెంట్
- ఉత్కంఠ పోరులో విజేతగా నిలిచిన కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ జట్టు




**విజయవాడ జనవరి :04 (మనసులో మాట ):** నగరంలోని ఎమ్మెస్ కే ప్రసాద్ ఇంటర్నేషనల్ అకాడమీ, కొప్పూరు క్రికెట్ మైదానంలో ఐఏఎస్ అధికారుల మధ్య జరిగిన 'ఐఏఎస్ క్రికెట్ టోర్నమెంట్-2025' అత్యంత ఉత్కంఠ భరితంగా ముగిసింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ నేతృత్వంలోని టీమ్ అద్భుత ప్రదర్శన కనబరిచి టైటిల్‌ను కైవసం చేసుకుంది. నిత్యం పరిపాలనా బాధ్యతలతో బిజీగా ఉండే ఐఏఎస్ అధికారులు, ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులుగా మారి తమ బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యంతో అందరినీ అలరించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తన జట్టును సమర్థవంతంగా నడిపించి, కీలక సమయంలో పరుగుల రాణించడంతో పాటు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. విజేతగా నిలిచిన అల్లూరి కలెక్టర్ టీమ్ సభ్యులకు నిర్వాహకులు ట్రోఫీని అందజేసి అభినందించారు. విజయానంతరం కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉండే ఒత్తిడిని తగ్గించుకోవడానికి అధికారుల మధ్య సమన్వయం పెంచడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. 2025 టోర్నమెంట్‌లో తమ జట్టు విజయం సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ పి రంజిత్ భాషా, కాకినాడ నగర కమిషనర్ రాహుల్ మీనా, పలు జిల్లాల కలెక్టర్లు, ఐఏఎస్ అధికారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు.

# చార్జీలు పెంచారు - వేల కోట్ల భారాన్ని మోపారు

- విద్యుత్ చార్జీలపై గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది
- హోం మంత్రి అనిత
- సీఎం చంద్రబాబు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు
- ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుంది




**అనకాపల్లి జిల్లా, నక్కపల్లి (మనసులో మాట):** విద్యుత్ చార్జీలు పెంచమని ఇచ్చిన మాటను ఎన్డీఏ ప్రభుత్వం నిలబెట్టుకున్నదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి, ఐదు సంవత్సరాల్లో తొమ్మిది సార్లు పెంచారని విమర్శించారు. దీని వల్ల ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని తెలిపారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు ఎలా వచ్చాయో ప్రజలందరికీ తెలుసునని, అప్పట్లో విద్యుత్ చార్జీల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరిగాయని గుర్తు చేశారు. ఈ పరిస్థితికి భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని హోం మంత్రి అనిత తెలిపారు. అలాగే ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి తమ జేబులు నింపుకున్నారని, విద్యుత్‌ను ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఆరోపించారు. గత పాలనలో రాష్ట్రానికి లక్ష 29 వేల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చారని విమర్శించారు.రైతులు, వినియోగదారులకు లబ్ధిఅక్వా రైతుల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. జగన్ పాలనలో యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్‌కు రూ.1.50కు తగ్గించారని వెల్లడించారు. అలాగే గత ప్రభుత్వం రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.4.70కే కొనుగోలు చేస్తోందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేయడమే లక్ష్యమని అన్నారు.రెన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యంరాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ సోలార్, పవన విద్యుత్ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సోలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేల సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు.రెవెన్యూ శాఖ ప్రక్షాళన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై ఎవరి బొమ్మలు వేసుకున్నారో ప్రజలకు తెలుసునని, సమాధి రాళ్లపై కూడా బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేసిందని, 2026 సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా భావించవచ్చని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 5 జనవరి 2026


# కూటమి పాలనలో అభివృద్ధి

**- పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన హోంమంత్రి అనిత**



**ఎస్. రాయవరం, జనవరి 4(మనసులో మాట):** కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖమంత్రి లోకేష్ బాబులు సహకారంతో పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి లో ప్రగతిపథంలో పయనిస్తుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడిఅనిత అన్నారు. ఆదివారం ఎస్. రాయవరం మండలం దార్లపూడినుండి ఏటికొప్పాక వరుకు కోటిరూపాయలు నాబార్డ్ నిధులుతో చేపట్టనున్న రోడ్డుపనులుకు మంత్రి అనిత శంఖుస్థాపన చేసారు. దార్లపూడి జిల్లాపరిషత్ హైస్కూల్ లో రెండుకోట్ల రూపాయలుతో నిర్మించిన బాలకల వసతి గృహ భవన సముదాయంతోపాటు రూ. 15.58లక్షలుతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంనుండి రాజయ్యపేట వెళ్ళే రోడ్డుపనులుకు మంత్రి అనిత శంఖుస్థాపన చేసారు.అంతకుముందు దార్లపూడిలోని వేంకటేశ్వరస్వామి ని దర్శించుకొని పూజలునిర్వహించారు.ఈ సందర్భంగా దార్లపూడి కాలనీవాసులు మంచినీటి సమస్యను మంత్రిఅనిత దృష్టికి తీసుకురాగా, 10 రోజుల్లో సమస్యపరిష్కారిస్తానని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రిఅనిత మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఎన్నికల ముందుఇచ్చిన హామిలన్నింటిన నెరవేర్చిందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తమప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కేసుబోయిన వెంకటలక్ష్మి, జెడ్పిటిసి కాకరదేవి,జనసేన నాయుకుడు గెడ్డంబుజ్జి, జిల్లా విద్య శాఖాధికారి అప్పారావునాయుడు,వివిధ శాఖల అధికారులు,నాలుగు మండలాల కూటమినాయుకులు పాల్గొన్నారు.




## రోడ్డు కనెక్టవిటీపై కూడా ప్రత్యేక దృష్టి సారించాం

**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయనగరం (మనసులోమాట) జనవరి 4:** భోగాపురం ఎయిర్ పోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యే నాటికి రోడ్డు కనెక్టవిటీ పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించామని, విశాఖపట్టణం నుంచి ఇక్కడకు సులభంగా చేరుకునేలా ఏడు రోడ్లతో కూడిన ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖపట్టణం, మూలపేట పోర్టులకు కూడా దీనితో అనుసంధానం ఏర్పాటు చేస్తామని, అలాగే విశాఖ - రాయ్ పూర్ హైవేతో కనెక్టవిటీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడిన మంత్రి భోగాపురం ఎయిర్ పోర్టుతో పాటు చేపట్టబోయే ఇతర ప్రాజెక్టుల గురించి కూడా వివరించారు. మెట్రోను కూడా త్వరలోనే పట్టాలెక్కిస్తామన్నారు. ఆనందపురం వద్ద కూడలిని విస్తరిస్తామని చెప్పారు. వైజాగ్ పోర్టు నుంచి భోగాపురం వరకు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించారని గుర్తు చేశారు. ఫాస్ట్ ట్రాక్ మోడ్ లో అన్ని పనులు చేస్తున్నాం. ముఖ్యమంత్రి దూరదృష్టితో ఇప్పటికే విశాఖ కేంద్రంగా పలు కంపెనీలు వచ్చాయని, 15 బిలియన్ల డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని ఇదొక మైలురాయని పేర్కొన్నారు. ఎం.ఆర్.వో. ఇండస్ట్రీస్ కార్యకలాపాల కోసం ప్రభుత్వం మరొక 500 ఎకరాలు కేటాయించామని, వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా భోగాపురానికి అనుసంధానంగా నెలకొల్పుతున్న ఎడ్యుసిటీ కోసం మాన్సాస్ సంస్థ 136 ఎకరాల భూమి ఉచితంగా కేటాయించిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

### పరాయి పండుగలపై ఉన్న మక్కువ

# మన పండుగలపై ఏది?

**తెలుగు సంస్కృతిని కాపాడుకోవాలి - స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపు**



నర్సీపట్నం /గుంటూరు, జనవరి 4, ( మనసులో మాట) : మన సంస్కృతి, సంప్రదాయాలను విదేశాల్లో ఉన్నవారు పాటిస్తుంటే, మనం మాత్రం సొంత గడ్డపై మన పండుగలను విస్మరించడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు. '3వ ప్రపంచ తెలుగు మహాసభల'లో భాగంగా రెండవ రోజైన ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎఈ సందర్భంగా మారిషస్ నుండి వచ్చిన రిపబ్లిక్ ఆఫ్ మార్సిన్ దేశాధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్ గురించి స్పీకర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "1973లో బీఏ ఆనర్స్, 1975లో ఢిల్లీ యూనివర్సిటీలో ఎంబీఏ చేసిన గోకుల్ కు మన దేశం అన్నా, మన సంస్కృతి అన్నా ఎంతో ప్రేమ అని కొనియాడారు. మారిషస్ లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటామని ఆయన చెప్తుంటే మనమంతా చప్పట్లు కొట్టాం. కానీ మన రాష్ట్రంలో ఎన్ని గ్రామాల్లో ఉగాదిని జరుపుకుంటున్నాం?" అని స్పీకర్ ప్రశ్నించారు.నిపాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో డిసెంబర్ 31 రాత్రి నుండి తెల్లవార్లు మేల్కొని వేడుకలు జరుపుకుంటున్న మనం, మన తెలుగు పండుగలైన ఉగాది, సంక్రాంతి, శ్రీరామనవమి వంటి వాటిని మాత్రం మర్చిపోతున్నామని స్పీకర్ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 14 వేల పంచాయతీలు ఉంటే, అందులో ఎన్ని చోట్ల ఉగాది పచ్చడి చేసి, పంచాంగ శ్రవణం చేస్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.నిఇంత కష్టపడి తెలుగు భాష, సంస్కృతుల కోసం సభలు నిర్వహిస్తున్నప్పుడు, కనీసం మన సాంప్రదాయ పండుగలను ఘనంగా జరుపుకోవడం ద్వారా మన తెలుగుతనాన్ని భావితరాలకు, ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై రివ్యూ



**విజయనగరం (మనసులోమాట) జనవరి 4:** విజయనగరం జిల్లాలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువల నిర్మాణం, భూసేకరణ తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా విజయనగరం జిల్లాలో కొత్తగా రానున్న ఆయకట్టు, కాలువల నిర్మాణం కోసం చేపట్టాల్సిన భూసేకరణ తదితర అంశాలపై రివ్యూ సమావేశం చర్చించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అలైన్మెంట్ ను సాంకేతికంగా అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకోవటం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున అయకట్టు పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని, అవసరమైన మేరకు విడతల వారీగా భూసేకరణను చేపట్టడం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నీటిపారుల శాఖ అధికారులు ఉత్తరాంధ్ర సృజల స్రవంతి కాలువల నిర్మాణం కు సంబంధించిన డిజైన్ ను మంత్రికి చూయించి, ఈ అంశంపై మరింత లోతైన చర్చను జరిపి తుదిరూపు తీసుకొస్తామని వివరించారు. త్వరలో ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష జరుగుతున్న నేపథ్యంలో అతి త్వరలోనే పూర్తిస్థాయి డిజైన్ ను రూపొందిస్తామని, విడతలవారీగా భూసేకరణకు తగిన కార్యాచరణ చేపడతామని మంత్రికి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో కార్యనిర్వాక ఇంజనీర్ ఉమేష్ కుమార్, డి ఇ లక్ష్మీ సుధ,ఏఇ లు వివేక్, శారద పాల్గొన్నారు.



### ప్రజలు పై విద్యుత్ చార్జీల భారం లేకుండా

## కూటమి ప్రభుత్వం చర్యలు

**- హోంమంత్రి అనిత**

రాయవరం, జనవరి 4,(మనసులో మాట):కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలుపై భారం మోపబోమంటూ ఎన్నికలు కు ముందునుండిఇచ్చిన హామీ మేరకు నేటివరకువిద్యుత్ చార్జీలు పెంచకపోగా, వినియోగ విద్యుత్ చార్జీలును యూనిట్ కు 13 పైసలు తగ్గించామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడిఅనిత అన్నారు. ఆదివారం మంత్రి నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యుత్ చార్జీలపై ఉన్న అదనపు భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని, ప్రజలుకు ఇచ్చిన హామీమేరకు విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆమె అన్నారు. మిగులు విద్యుత్ ఉన్నప్పటికి గత ప్రభుత్వం అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి రూ1.29లక్కల కోట్లు రుణభారం మోపింది అన్నారు. ప్రస్తుత విద్యేత్ శాఖ మంత్రిసోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యేకచర్యలు చేపట్టారన్నారు. ప్రజల అభీష్టం మేరకు రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టిందని,ఎటువంటి ఫోటోలు లేకుండా రాజముద్రలతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఆమెఅన్నారు. నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛగా ఉన్న రెవెన్యూ డివిజన్ ను అడ్డు రోడ్డు జంక్షన్ లో ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో 35 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామని,సాంకేతిక కారణాలుతో అడ్డు రోడ్డు నుండి ఇందేశమ్మ వాక వరకు వెళ్లే రోడ్డు పనులు నిలిచిపోయాతని ,దీన్ని త్వరలోనే పూర్తి చేస్తామని, ప్రజలు క్షమించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా టిడిపి బత్తులు తాతయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి నాయకుడు వుడా రమేష్ కు

# మాతృవియోగం

**సంతాపం తెలియజేసిన బిజెపి శ్రేణులు**

అనకాపల్లి రూరల్, జనవరి 4 (మనసులో మాట): బిజెపి సీనియర్ నాయకుడు వుడా రమేష్ మాతృమూర్తి మృతి చెందడంతో బిజెపి శ్రేణులు ఆదివారం సంతాపం తెలియజేశారు. భౌతిక కాయం వద్ద బిజెపి శ్రేణులు పుష్పగుచ్చం ఉంచి అంజలి ఘటించారు. పార్దేవ దేహాన్ని దర్శించిన వారిలో బిజెపి నాయకులు పొలమరశెట్టి నాగేశ్వరరావు, కొణతాల రాజాబాబు, నర్సింగ్ యాదవ్, బొడ్డేడ నాగేశ్వరరావు, అప్పారావు, కరాటే కోచ్ చదరం సూరి అప్పారావు, ప్రముఖ న్యాయవాది బొడ్డేడ రాజగోపాల్, భారీ ఎత్తున బిజెపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


# మారనున్న ఉత్తరాంధ్ర రూపు రేఖలు




**విజయనగరం , (మనసులోమాట )జనవరి 04 :** జిల్లాలోని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్-ఛేంజర్‌గా మారబోతోంది . ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ట్రైల్ రన్‌గా జనవరి 4న తొలి వాణిజ్య విమానం దిగనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈఎయిర్ ఇండియా విమానం ఉదయం 11 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈ జూన్ నెల నుండే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. ఉత్తరాంధ్ర వాసుల కలల ప్రాజెక్టుగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది.

భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారుతుంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ తిరగబోతోంది. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట రూపుదిద్దుకుంటున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పుడు శరవేగంగా వాస్తవ రూపం దాల్చుతోంది. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ఒక అద్భుతం. భూసేకరణ, న్యాయపరమైన చిక్కులు దాటుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో పనులు ఊహించని వేగంతో సాగుతూ అనుకున్న కన్నా ముందే సిద్ధం అయ్యింది. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రామ్ సుందర్‌రెడ్డి ప్రతి నెలా విజిట్ చేస్తూ, పనుల పురోగతి పై సమీక్షిస్తూ మౌలిక వసతుల కల్పన వేగంగా జరిగేలా చూసారు. తొలి ఏడాది 60 లక్షల మంది ప్రయాణీకులుముఖ గుర్తింపు ద్వారా పేపర్ లెస్ ఎంట్రీ.10 కంటే ఎక్కువ ఆధునిక ఏరోబ్రిడ్జిల ద్వారా నేరుగా విమాన ప్రవేశం. గంటకు 2,500 మంది ప్రయాణికులను నిర్వహించగల సామర్థ్యంతో సోలార్ పవర్ మరియు వర్షపు నీటి రీసైక్లింగ్ ద్వారాల లీడ్ గోల్డెన్ రేటింగ్ లక్ష్యంగా నిర్మాణం సాగుతోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా టెర్మినల్ నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో దీనిని 1.8 కోట్ల వరకు పెంచే అవకాశం ఉంది. డిసెంబర్ 2025 నాటికి 91.7% పైగా పనులు పూర్తయ్యాయి. జనవరి 4 న విమానాల ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2026 జూన్ లోనే మన్యం వీరుని పేరుతో గగన వీధిలో భోగాపురం గర్జించనుంది.టెక్నీషియన్ నుంచి పైలట్‌వరకు ఏవియేషన్ హబ్ కేంద్ర విమానయాన శాఖ మంత్రి గా కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలుత జూన్ 2026 లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, పనులు వేగవంతం చేసి జూన్ 2026లోనే ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు 4,592 కోట్లు తొలి దశలో ఖర్చు చేస్తున్నారు. భోగాపురం సమీపంలో 136 ఎకరాల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఇది విమానయాన రంగంలో వేలాది మంది యువతకు శిక్షణ, ఉపాధిని అందిస్తుంది. విమానాశ్రయం నగరం నుండి 45 కి.మీ దూరంలో విశాఖనగరం ఉన్నప్పటికీ, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం మూడు ప్రధాన మార్గాలను సిద్ధం చేస్తోంది. 6-లేన్ నేషనల్ హైవేను ఎన్‌హెచ్ 16 నుండి నేరుగా ఎయిర్‌పోర్ట్‌కు అప్రోచ్ రోడ్లు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు విశాఖ పోర్టు నుండి భీమిలి మీదుగా భోగాపురం వరకు సముద్ర తీరం వెంబడి అత్యంత అందమైన బీచ్ రోడ్డును బీచ్ కారిడార్ గా అభివృద్ధి చేస్తున్నారు.ఉత్తరాంధ్రలో ఆర్థిక, పారిశ్రామిక విప్లవంభోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణాలకే పరిమితం కాదు. ఉత్తరాంధ్రలోని ఫార్మా, మెరైన్ మరియు టెక్స్‌టైల్ ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు భారీ కార్గో టెర్మినల్ సిద్ధమవుతోంది. విమానాల మరమ్మతుల కేంద్రం ఇక్కడ ఏర్పాటు కానుంది. దీనివల్ల అంతర్జాతీయ విమానాలు కూడా ఇక్కడికి వస్తాయి. ఐటి కంపెనీలు, ఫైవ్ స్టార్ హోటళ్లు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి.ఉత్తరాంధ్ర జిల్లాల అనుసంధానం ఈ విమానాశ్రయానికి ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం మరియు పార్వతీపురం మన్యం జిల్లాల నుండి అద్భుతమైన రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు. విశాఖ నగరం నుండి ఎయిర్‌పోర్ట్ వరకు 76 కిలోమీటర్ల ప్రత్యేక కారిడార్.. ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ ద్వారా 45-55 నిమిషాల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి-16 నుండి ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా నేరుగా విమానాశ్రయంలోకి వెళ్లేలా ఫ్లైఓవర్ డిజైన్ చేయించారు. విశాఖ నుండి భీమిలి మీదుగా సముద్ర తీరం వెంబడి 6-లేన్ల సుందరమైన రహదారి నిర్మిస్తున్నారు. సుమారు 48 కిలోమీటర్ల బీచ్ ప్రయాణం పర్యాటకులను కూడా ఆహ్లాదపరచనుంది. విజయనగరం నుంచి 25 కిలోమీటర్ల దూరం, 4-లేన్ల విస్తరణ ద్వారా 30 నిమిషాల్లో చేరుకునేలా, అదేవిధంగా శ్రీకాకుళం మరియు పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతాల నుండి నేరుగా ఎన్‌హెచ్-16 కనెక్టివిటీ ఉంది. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి బొబ్బిలి మీదుగా ఎన్‌హెచ్-26 ద్వారా మన్యం ప్రాంతానికి లబ్ధి కలుగుతుంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రజలు గతంలో విమానం ఎక్కాలంటే 3 నుండి 4 గంటల ముందు బయలుదేరాల్సి వచ్చేది. భోగాపురం అందుబాటులోకి వస్తే ఆ సమయం సగానికి పైగా తగ్గుతుంది.రియల్ ఎస్టేట్ నుంచి ఐటి, ఎగుమతుల వరకు..ఉత్తరాంధ్రలోని ఫార్మా, మెరైన్ మరియు మన్యం కాఫీ ఉత్పత్తుల ఎగుమతి కోసం కోల్డ్ స్టోరేజ్ వసతితో కూడిన భారీ కార్గో హబ్ ఏర్పాటు చేస్తున్నారు. 136 ఎకరాల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా వేలాది మంది యువతకు శిక్షణ మరియు ఉపాధి కల్పించనున్నారు. ఈమేరకు ఇటీవల మాన్సాస్‌తో ఒప్పందం కూడా జరిగింది. సాంస్కృతిక గౌరవం -మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ద్వారా తెలుగు జాతి గౌరవాన్ని చాటిచెప్పారు. విమానాశ్రయ టెర్మినల్ లోపల తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా అలంకరణలు మరియు అల్లూరి భారీ విగ్రహం పర్యాటకులను మంత్రముగ్ధులను చేయనున్నాయి. గిరిజన ఉత్పత్తుల ఎగుమతి విషయంలో పార్వతీపురం మన్యం ప్రాంతంలోని గిరిజన ఉత్పత్తులు, కాఫీ మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఇక్కడి కార్గో సదుపాయం ఎంతో తోడ్పడుతుంది.పర్యాటక అభివృద్ధి: విమానాశ్రయం అందుబాటులోకి వస్తే టెంపుల్ టూరిజం , బీచ్ టూరిజం , ఎకో టూరిజం అబివృద్ధి చెందుతాయి. 5 స్టార్ హోటళు ్ళ, రిజార్ట్ లు కొత్తగా రానున్నాయి. రామనారాయణం వద్ద బోటు షికారు,చింతపల్లి బీచ్ టూరిజం, తాటిపూడి ఎకో టూరిజం, రామతీర్థాలు వద్ద సుందరీకరణ తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పార్వతీపురం చుట్టుపక్కల ఉన్న ప్రకృతి సిద్ధమైన పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది. మరిన్ని నగరాలతో అనుసంధానంఈ విమానాశ్రయం వలన దుబాయ్ & అబుదాబి వంటి గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున ఈ రూట్లకు అధిక ప్రాధాన్యత ఉంటుంది.సింగపూర్ & మలేషియా తదితర ఆగ్నేయాసియా దేశాలకు వ్యాపార, పర్యాటక సంబంధాలు మెరుగుపడతాయి. రన్‌వే పొడవు ఎక్కువగా ఉండటం వల్ల, భవిష్యత్తులో యూరోప్ మరియు అమెరికా దేశాలకు కూడా కనెక్టింగ్ విమానాలు లేదా నేరుగా విమానాలు నడిపేందుకు వీలవుతుంది. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై నగరాలకు విమానాల సంఖ్య మరియు ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది.కొత్తగా అహ్మదాబాద్, పుణె, కోల్‌కతా వంటి నగరాలకు మరిన్ని డైరెక్ట్ ఫ్లైట్స్ అందుబాటులోకి వస్తాయి.ఉత్తరాంధ్రకు ఉపాధి అవకాశాలు ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలమందికి ఉపాధి లభించనుంది. ఎయిర్‌పోర్ట్ నిర్వహణ, గ్రౌండ్ స్టాఫ్, సెక్యూరిటీ, టికెటింగ్ మరియు కార్గో హ్యాండ్లింగ్‌లో సుమారు 5,000 నుండి 10,000 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. పరోక్ష ఉపాధి: క్యాబ్ సర్వీసులు, హోటల్ పరిశ్రమ, టూరిజం గైడ్‌లు మరియు మెయింటెనెన్స్ సర్వీసుల ద్వారా మరో 20,000 మందికి పైగా ఉపాధి లభిస్తుంది.యువత కు నూతన అధ్యాయం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ బాగుంటే కొత్త ఐటి కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంది. ఇది స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను తెచ్చిపెడుతుంది.భోగాపురం అందుబాటులోకి వస్తే రుషికొండ, భీమిలి బీచ్‌లు మరియు అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది. దీనివల్ల స్థానిక హస్తకళలు మరియు వ్యాపారాలకు మంచి గిరాకీ లభిస్తుంది. భోగాపురం అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌లా పనిచేయనుంది. అంతేగాక ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ కళను ఆపాదించనుంది. అల్లూరి కీర్తి ఆకాశవీధుల్లో

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నేటి నుంచి నాతవరం మండలంలో ఆధార్ క్యాంపులు

**నాతవరం జనవరి 4 (మనసులో మాట)** నాతవరం మండలంలో ఈ నెల 5 నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎంఎస్. శ్రీనివాస్ తెలిపారు. 5వ తేదీన నాతవరం, శృంగవరం, 6న నాతవరం డీ.ఎర్రవరం, 7న మర్రిపాలెం, గుమ్మిడిగుండ, 8, 9 తేదీల్లో ఎంబీ పట్నం, గునుపూడి గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు జరుగుతాయన్నారు. నాతవరం మండలాల్లోని ఈ గ్రామాల్లో ఈ ఆధార్ క్యాంప్ జరుగుతుంది కాబట్టి మీకు ఏ ఊరు దగ్గర్లో ఉంటే ఆ ఊరు కొచ్చి ఆధార్ కార్డులు తీయించుకోవాల్సిందిగా కోరారు చిన్న పిల్లలకు మరియు పెద్దలకు ఆధార్ కార్డు లేని యెడల తీయించుకోవాలని అన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నర్సీపట్నం లయన్స్ క్లబ్ (నవ్య) ఆధ్వర్యంలో హంగర్ వీక్




నర్సీపట్నం రూరల్, జనవరి 4, ( మనసులో మాట) : లయన్స్ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఏపీ సింగ్ ఆదేశాలకు అనుగుణంగా లయన్స్ క్లబ్ నవ్య జనవరి 3 తేదీ నుంచి 11వ తేదీ వరకు "హంగర్ వీక్" (ఆహారం అవసర వారోత్సవాలు ) అనే కార్యక్రమంలో భాగంగా పెద్దబొడ్డేపల్లి జడ్పీ హెచ్ హై స్కూల్ మరియు ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు, సాయంత్రం ప్రైవేట్ క్లాస్ కు హాజరవుతున్న 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 750 మంది విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం అందించిన వెలగా నారాయణరావు, పద్మనాభుని చిన కన్నయ్య శెట్టి, అమలకంట ప్రియాంకలను లైన్స్ క్లబ్ నవ్య కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం లైన్స్ క్లబ్ నవ్య కార్యదర్శి బేతిరెడ్డి విజయకుమార్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ నవ్య పాతిక సంవత్సరాలుగా నర్సీపట్నంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నర్సీపట్నం ప్రజలకు విద్య, వైద్య పరంగా క్లబ్ సభ్యుల సహకారంతో అనేక సేవలందించి 25 సంవత్సరాల జూబ్లీ జరుపుకుంటున్న ఈ సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలుగా సేవలందించిన సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద బొడ్డేపల్లి జడ్పీ హైస్కూల్లోని మహిళా ఉపాధ్యాయినులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కర్రి రాంగోపాల్, క్లబ్ సభ్యులు డాక్టర్ విజయశాంతి, గొలుసు శీను, పద్మనాభుని రాజశ్రీ, సుతాపల్లి చైతన్య, ట్రెజరర్ సుధీర్ కుమార్, పూడి అప్పారావు, స్కూల్ హెచ్ఎం రవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అరబుపాలెం ముసిలి తల్లి ఆలయ ప్రాంగణంలో

## కర్రి వారి ఆత్మీయ సమావేశం



**మునగపాక, జనవరి 4, మనసులో మాట..** మండలంలో గల అరబుపాలెం ముసిలి తల్లి ఆలయ ప్రాంగణంలో కర్రి వారి సంఘం ఆత్మీయ కలయిక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి సాయి కృష్ణ ను సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. కర్రి సాయి కృష్ణ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు. కర్రీ సాయికృష్ణ, మరియు జన మిత్ర సంస్థ చైర్మన్ కర్రీ రమేష్ గణ సత్కారం, ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు కర్రీ కోటి బాబు , సెక్రటరీ కర్రీ గోవిందరావు, కోశాధికారికర్రీ రాము, కర్రి రాజు,కర్రి అనంతరావు,, కర్రి జోగేష్,కర్రి కృష్ణ,కర్రీ తాతారావు,కర్రీ గణేష్,కర్రి వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ లతో గ్రామస్తులకు అవస్థలు




**వి మాడుగుల జనవరి 4 (మనసులో మాట)..** సచివాలయాలలో సిబ్బందిని అధికారులు ఎలక్షన్ డ్యూటీకి నియమించడంతో గ్రామస్తులకు సచివాలయాలలో పనులు ఏమీ అవక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు మాడుగుల మండలంలోని ఎం కోడూరు సచివాలయంలో ఆరుగురు సిబ్బంది పని చేస్తున్నారు. వీరిలో ముగ్గురిని తహసిల్దార్ ఎలక్షన్ సిబ్బందిగా నియమించారు వీరిలో మహిళా పోలీస్ గా పనిచేస్తున్న ఆమె డిజిటల్ అసిస్టెంట్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు ,అయితే ఆమెను ఎలక్షన్ డ్యూటీలో వేయడం వలన సచివాలయంలో పనులు ఏమీ అవక నిలిచిపోతున్నాయి శనివారం గ్రామస్తులు సదరం వంటి వివిధ పనుల మీద వచ్చిన వారు ఎం కోడూరు సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు వెనుకకు వెళ్ళిపోయారు ఏం కోడూరు సచివాలయంలో ఉన్న ఇంజనీర్ అసిస్టెంట్ ను ఎలక్షన్ విధుల్లో నియమించి మహిళా పోలీస్ డిజిటల్ అసిస్టెంట్గా విధులు నిర్వహించే ఆమెను ఎం కోడూరు సచివాలయంలో విధులు నిర్వహించేలా అధికారులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు, దీనిపై సంబంధిత తహసిల్దార్ ఎంపీడీవో అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నాటుసారా స్థావరాలపై రూరల్ పోలీసుల మెరుపు దాడి

### 3200 లీటర్ల నాటుసారా పులుపు ధ్వంసం



నర్సీపట్నం రూరల్ , జనవరి 4 ( మనసులో మాట) : ఉన్నతాధికారుల ఆదేశాలతో నమ్మకమైన సమాచారంతో నర్సీపట్నం రూరల్ పోలీసులు నాటు సారా తయారీ స్థావరాలపై ఆదివారం దాడులు నిర్వహించి 3200 లీటర్ల నాటు సారా తయారీకి ఉపయోగించే పులుపును ధ్వంసం చేశారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఎల్ పురం, గధభపాలెం గ్రామాల శివార్లలో నాటుసారా తయారీ స్థావరాలపై నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు, రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై పి రాజారావు , సిబ్బంది మెరుపు దాడులు నిర్వహించారు. ఈదాడులలో నాటుసారా తయారీకి ఉపయోగించే 3200 లీటర్ల సారా తయారీకి ఉపయోగించే పులుపును ధ్వంసం చేశామని, అంతేకాక నాటు సారా తయారీకి ఉపయోగించే వంట సామాగ్రిని కూడా ధ్వంసం చేశామని రూరల్ సీఐ రేవతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ, ముందుగా అందిన ఖచ్చితమైన సమాచారంతో ఈ దాడులు నిర్వహించామన్నారు. పట్టుబడిన నాటు సారాపులుపు సూత్రధారులెవరో విచారణ చేస్తున్నామన్నారు. నాటు సారా తయారీ, రవాణా, అమ్మకందారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎక్కడైనా నాటుసారా తయారీ, అమ్మకాలు, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లయితే 9490619497, 9490619496 నంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించి సహకరించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పేకాట రాయుళ్ల పై దాడి.. లక్ష పైచిలుకు స్వాధీనం



**విజయనగరం (మనసులోమాట) జనవరి 4::** జిల్లాలోని డైట్ కాలనీ దగ్గర పేకాట ఆడుతున్న పలువురిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాల్ని ఉపయోగించి డైట్ కాలనీ దాటిన తర్వాత రెసిడెన్షియల్ స్కూల్ మధ్యలో లోపల తుప్పల్లో పేకాట ఆడుతున్న వారిని డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించి నెల్లిమర్ల ఎస్సై గణేష్,సిబ్బంది చాకచక్యంగా వారిపై రైడ్ చేయడం జరిగింది. ఈ రైడ్ లో డబ్బులు పణంగా పెట్టి కోతాట ఆడుతున్న పదిమంది వ్యక్తుల్ని పట్టుకొని వారి వద్ద నుంచి రూ.1,80,500 నగదు, 8 సెల్ ఫోన్లను సీజ్ చేసి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. డ్రోన్ కెమెరాలు క్రైమ్ నిర్మూలనలో ఎంతో ఉపయోగపడతాయని అలాగే బహిరంగంగా ఎవరైనా పేకాటాడిన, ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా నెల్లిమర్ల ఎస్సై హెచ్చరించారు.

### బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### ఉపాధ్యాయినిలకు ఘన సన్మానం



**నర్సీపట్నం రూరల్, జనవరి 4, ( మనసులో మాట) :** చదువుల తల్లి, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం సాయంత్రం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్జీవో హోంలో బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బహుజన నాయకుడు బొట్టా నాగరాజు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బహుజన నాయకులు, మరియు మహిళాసంఘాల నాయకులు ఆమె చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అన్ని వర్గాల మహిళలకు విద్య అందించిన తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. మహిళలు వంటింటికే పరిమితమై ఉన్న కాలంలోనే స్త్రీ విద్యకు పునాదులు వేసి, ఎన్నో అవమానాలు, దాడులు ఎదుర్కొన్నప్పటికీ వెనకడుగు వేయకుండా ధైర్యంగా విద్యాబోధన చేసిన ఆమె మహోన్నతురాలని కొనియాడారు. అనంతరం ఉత్తమ మహిళా ఉపాధ్యాయినులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిగ్రీ కాలేజీ ఉపాధ్యాయులు యలమంద, నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ తలుపులు, గొలుగొండ డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు చిట్టియ్య, పంతులు బాబు, ధనార్ధన్, ధర్మరాజు, విజయ్‌కుమార్, సత్యనారాయణ, ప్రసాద్, మహిళా ఉపాధ్యాయినులు ప్రవల్లిక, హేమలత, అచ్చియ్యమ్మ, వరలక్ష్మి, రాణి, గాయత్రి.బహుజన ఐక్య వేదిక నాయకులు సంజీవ్, చిరంజీవి, గంగాధర, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


## నీలపు వెంకటరమణ (సైనికుడు) సేవలు మరువ రానివి



**గాజువాక (మనసులోమాట) జనవరి 4..** వెంకటరమణ (సైనికుడు) అంతిమయాత్ర లో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.అయన మాట్లాడుతూ పెదగంట్యాడనివాసి మాజీ సైనికుడు నీలాపు వెంకటరమణ (సైనికుడు )స్టీల్ ప్లాంట్ ఎఫ్ఎండి డిపార్ట్మెంట్లో ఆపరేటర్ గా పనిచేస్తూ పదవి విరమణ చేశారు. నిన్న దువ్వాడ రైల్వే స్టేషన్లో ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. ఆయన పారదేవ దేహం ఇంటి వద్ద నుండి అంతిమయాత్ర జరిగింది. పెదగంట్యాడ స్మశానంలో అంత్యక్రియలు జరిగినవి. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నీలాపు వెంకటరమణ(సైనికుడు) క్రమశిక్షణ, అంకితభావం కలిగే మనిషిని ముక్కు సూటిగా పోయే మనసుతో ఎంతో మందికి ధైర్యం చెప్పే మనిషి ఈ విధంగా అవ్వడం చాలా విచారకరమని,ఆయన ఆత్మకు శాంతి చే కూరాలని సంతాపం తెలియజేశారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి, గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సీపి ఇన్చార్జ్ తిప్పల దేవనరెడ్డి, స్టీల్ టిఎన్టిసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ, ఉక్కు నిర్వాసితుల నాయకులు గొందేశి సత్యారావు ఉక్కు కార్మికులు వారి బంధువులు, ఉక్కు నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటరాజపురంలో తాగునీరు వృథా

దేవరాపల్లి, జనవరి 4, (మనసులో మాట) : మండలంలోని వెంకటరాజపురం గ్రామంలో వీధి కొళాయి నీరు వృథాగా పోతోంది.ఇటీవల కొత్తగా నిర్మిస్తున్న పైడితల్లమ్మ ఆలయం వద్ద వీధి కొళాయి ఏర్పాటు చేశారు. పని పూర్తయిన తర్వాత ఈ వీధి కొళాయిని కట్టకపోవడంతో తాగునీరంతా వృథాగా పోతూ రోడ్డుమీద పారుతోంది. రోజూ ఇదే తంతు కొనసాగుతోందని వాహనదారులు ఈ నీటి వృథా అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ సమస్య స్థానిక గ్రామ ప్రజలకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందంటూ వారు వాపోతున్నారు. ఈ కొళాయిని ఉపయోగించుకున్న వారికి బాధ్యత లేకపోవడమే అందుకు కారణమంటూ గ్రామస్తులు చెబుతున్నారు.





### అంధుల జగతికి రారాజు

## లూయిస్ బ్రెయిలీ

**విజయనగరం, (మనసులోమాట ):జనవరి 04 :** బ్రెయిలీ లిపిని కనుగొని మహోపకారం చేసిన లూయిస్ బ్రెయిలీ అంధుల జగతికి రారాజు లాంటివారని పలువురు వక్తలు కొనియాడారు. స్తానిక డీఆర్డీఏ సమావేశ భవనంలో లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కోసి వేడుక నిర్వహించారు. బ్రెయిలీ కేలండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు, డిప్యూటీ కలెక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధులకు చేసిన సేవను మరోసారి గుర్తు చేశారు. అంధుల్లో ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, వారు భగవత్ స్వరూపులని పేర్కొన్నారు. అంగవైకల్యం అభివృద్ధికి అడ్డుకాదని, ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అంధుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.మహేశ్వర రెడ్డి, సహాయ ప్రిన్సిపాల్ ఎం.రాంబాబు, ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, అంధ ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షులు ఉమాశంకర్, శారధి వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు ప్రదీప్ కుమార్, విభిన్నప్రతిభావంతులు, అంధుల సంఘ నాయకులు, సభ్యులు, శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 18 అఖిలభారత మహాసభలు ముగింపు




**అచ్యుతాపురం జనవరి 4 మనసులో మాట..** సిఐటియు 18 అఖిలభారత మహాసభలు ముగింపు సందర్భంగా ఆదివారంవిశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ర్యాలీ మున్సిపల్ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభ కు అచ్చుతాపురం నుండి బయలుదేరి వెళ్తున్న కార్మికులు.

## పాడేరు ఉపాధ్యాయురాలికి ప్రతిష్ఠాత్మక సన్మానం




**పాడేరు, జనవరి 4 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాడేరు మండల ఉపాధ్యాయురాలు శెట్టి శాంతి కుమారికి రాష్ట్రస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆమెను, ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతివిజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర గురుచైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయ యాదవ్, సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాజీ పఠాన్, బీసీవై పార్టీ రాష్ట్ర వ్యవస్థాపకులు రామచంద్ర యాదవ్ చేతుల మీదుగా శెట్టి శాంతి కుమారికి ఉత్తమ ఉపాధ్యాయ సన్మానాన్ని ప్రదానం చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఆమె చేసిన విశేష సేవలను గుర్తించి ఈ గౌరవం కల్పించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సన్మానం పాడేరు మండలానికి మాత్రమే కాకుండా అల్లూరి జిల్లా ప్రజలందరికీ గర్వకారణమని పలువురు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు అభినందనలు తెలిపారు.

## ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




దేవరాపల్లి, జనవరి 4, (మనసులో మాట) : ఆంధ్రప్రదేశ్ టీచర్స్‌ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన క్యాలెండర్ ను మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఆదివారం ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మండల శాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయులు తారువలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనా యుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ముం దుగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యంలను కలిసి ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రతినిధులు నౌడు అప్పా రావు, శ్యామ్ కుమార్, కొటాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

### భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో

# విజయవంతంగా టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్


## ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ గేమ్‌చేంజర్ - కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



విజయనగరం (మనసులోమాట) డిసెంబర్ 04: ఉత్తరాంధ్ర అభివృద్ధికి కేంద్రబిందువుగా నిలవనున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం, భోగాపురంలో ఆదివారం టెస్ట్ ఫ్లైట్ విజయవంతంగా ల్యాండ్ అయిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.ఢిల్లీ నుంచి నేరుగా ఎయిర్ ఇండియా విమానంలో భోగాపురం చేరుకున్న మంత్రి మాట్లాడుతూ, ఇది ఉత్తరాంధ్ర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఫ్లైట్‌లో పైలట్ చేసిన "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి స్వాగతం" అనే ప్రకటన తో బావోద్వేగానికి గురయ్యానని, ఇది ఎంతో గర్వకారణమని తెలిపారు.భోగాపురం విమానాశ్రయానికి బీజం వేసింది విజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, 2016లో అప్పటి కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు కృషితో కేంద్రం నుంచి ఇన్-ప్రిన్సిపల్ అప్రూవల్ లభించిందని గుర్తు చేశారు. మధ్యలో జాప్యాలు వచ్చినప్పటికీ, గత 18 నెలలుగా నిరంతర సమీక్షలతో ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకొచ్చామని తెలిపారు.ఈ ప్రాజెక్ట్‌ను సొంత ప్రాజెక్ట్ లా అభివృద్ధి చేసిన +వీ= గ్రూప్, నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ూ&ు, అలాగే ఇ+జూ,"ూూ×, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల సమన్వయానికి మంత్రి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా భూములు త్యాగం చేసిన స్థానిక రైతులకు ప్రత్యేకంగా నమస్కరించారు.భోగాపురం విమానాశ్రయం వల్ల , వాణిజ్యం, కార్గో, టూరిజం, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ తరహాలో భోగాపురం ప్రాంతం కూడా ప్రపంచ స్థాయి అభివృద్ధి కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.ఎయిర్‌పోర్ట్‌తో పాటు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=ూ), ఏరో ఇండస్ట్రీస్ కోసం 500 ఎకరాలు, అలాగే యువతకు స్కిల్లింగ్, ట్రైనింగ్ అందించే ఎడ్యు సిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే నాలుగు నుంచి ఐదు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా విమానాశ్రయాన్ని ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అనేది కీలక పనులన్నీ పూర్తి దశకు చేరుకున్నాయనడానికి సూచనగా మంత్రి పేర్కొన్నారు. రాత్రింబవళ్లు శ్రమించిన కార్మికులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి మైలురాయి18 నెలల్లో 20% నుంచి 96% పూర్తి చేయడం చారిత్రాత్మకం-- మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (మీవీఖ), ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారిగా విమానం విజయవంతంగా ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని అన్నారు.ఆదివారం నిర్వహించిన ఫస్ట్ ఎయిర్‌పోర్ట్ గ్రౌండింగ్ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో కేవలం 20 శాతం కన్నా తక్కువగా ఉన్న పనులను కేవలం 18 నెలల్లోనే 96 శాతానికి పూర్తి చేసి, షెడ్యూల్‌కు ముందే ప్రాజెక్టును ఆపరేషన్ల దశకు తీసుకురావడం గొప్ప విజయమని పేర్కొన్నారు.ఉత్తరాంధ్రను ప్రపంచంతో అనుసంధానించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌లో భాగంగానే భోగాపురం విమానాశ్రయానికి రూపకల్పన జరిగిందని తెలిపారు. అప్పటి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, ప్రస్తుత గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు కీలక పాత్రతోనే అవసరమైన అనుమతులు తీసుకువచ్చి శంకుస్థాపన జరిగిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో భూసేకరణలో జాప్యం కారణంగా ఆలస్యం జరిగినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అన్ని క్లియరెన్సులను సకాలంలో తీసుకురావడంతో ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగిందని తెలిపారు.విజయనగరంఅరకు వ్యాలీసముద్ర తీర ప్రాంతాల మీదుగా వచ్చిన ఫ్లైట్ ల్యాండింగ్ సందర్భంగా ఈ ప్రాంతం అందాన్ని చూసి కేంద్ర మంత్రి సైతం ప్రశంసించారని మంత్రి తెలిపారు. ఇది విజయనగరం ప్రజలకు ఒక చారిత్రాత్మక రోజు అని పేర్కొన్నారు.భోగాపురం విమానాశ్రయం పూర్తిస్థాయి కార్యకలాపాలకు మే లేదా జూన్ నాటికి సిద్ధమవుతుందని, ఇది ముందస్తు షెడ్యూల్‌లోనే పూర్తవుతుందని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల కలను సాకారం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.భోగాపురం విమానాశ్రయం విజయనగరం ప్రజల కల సాకారంభవిష్యత్తులో భోగాపురంకు ప్రపంచ పటంలో స్థానం--ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడువిజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఢిల్లీ నుంచి నేరుగా వచ్చిన విమానం విజయవంతంగా ల్యాండ్ కావడం విజయనగరం ప్రజలకు గర్వకారణమన్నారు. ఢిల్లీభోగాపురం రూట్‌కు సంబంధించిన టికెట్‌ను చూసిన క్షణం ఎంతో గర్వంగా, ఆనందంగా అనిపించిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ ఆలోచన ఈరోజు కళ్లముందు సాకారమవుతుండటంతో భోగాపురంలో పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.ఏవియేషన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం భోగాపురం ప్రాంతంలో భూమి విలువలు, విద్యాసంస్థలు, పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయని, మొదట 10 రెట్లు పెరుగుతాయని అంచనా వేస్తే, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు 3040 రెట్లు వరకు అభివృద్ధి అవకాశాలు ఉన్నాయని చెప్పడం ఈ ప్రాజెక్ట్ ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు.ఒకప్పుడు చిన్న గ్రామంగా ఉన్న శంషాబాద్ నేడు ప్రపంచ పటంలో గుర్తింపు పొందినట్లే, రానున్న రోజుల్లో భోగాపురం కూడా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఇంతటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించుకోవడం తనకు గర్వకారణమని పేర్కొంటూ, ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.భోగాపురం విమానాశ్రయ టెస్ట్ ఫ్లైట్ చారిత్రాత్మకంనెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవిమాట్లాడుతూ, భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ కావడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నిరంతర మద్దతు, మార్గదర్శకత్వంతో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారి నుంచి లభించిన సమయానుకూల సమాచారం, సమన్వయం వల్లే భోగాపురం విమానాశ్రయ కల రికార్డు సమయంలో నిజమైందని తెలిపారు. ఎంతో తక్కువ సమయంలో పనులను పూర్తి చేసి, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఆపరేషన్ల దశకు తీసుకువచ్చిన మొత్తం బృందాన్ని అభినందించారు.భోగాపురం విమానాశ్రయం ద్వారా విజయనగరం జిల్లా, ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎస్ దామోదర్, జెసి సేధు మాధవన్, విజయనగరం, శ్రీకాకుళం, భీమునిపట్నం శాసనసభ్యులు అదితి గజపతిరాజు, గొండు శంకర్, గంటా శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ ఎండి బంగార్రాజు, జిఎంఆర్ చైర్మన్, డీజీసీఏ, ఏఏఐ, ఎల్ అండ్ టి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




---



### ఎరువుల కోసం రైతులు ఆందోళన

## చెందాల్సిన పనిలేదు

### మండల వ్యవసాయ అధికారిని జోష్నకుమారి

మునగపాక, జనవరి 4, మనసులో మాట మునగపాక మండలంలో ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని మునగపాక మండలం వ్యవసాయ అధికారిని జోష్నకుమారి రైతులకు భరోసా కలిపారు. మండలంలో తిమ్మరాజుపేట రైతు భరోసా కేంద్రానికి 12 మెట్రిక్ తన్నులు, తోటాడకు 12 మెట్రిక్ టన్నులు, పాటి పల్లికి12 మెట్రిక్ టన్నులు, చెర్లో పాలెం 12 మెట్రిక్ టన్నులు, చూచుకొండకు 24 మెట్రిక్ టన్నులు, మునగపాక కు 3.42మెట్రిక్ టన్నులు, మేలిపాక 12 మెట్రిక్ టన్నులు మొత్తం 87 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచడం జరిగిందని వ్యవసాయ అధికారిని తెలిపారు.

## డీసీసీ అధ్యక్షునిగా బొడ్డు శ్రీనివాస్



**చీడికాడ జనవరి 4, (మనసులో మాట)..** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా బొడ్డు శ్రీనివాస్ ను అధిష్టానం నియమించింది ఇప్పటికే ఒక పర్యాయం డిసిసి అధ్యక్షునిగా బొడ్డు శ్రీనివాస్ పనిచేశారు రెండో పర్యాయం కూడా శ్రీనివాసును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు

---

### ప్రమాద ఘటన పై రెండు రోజుల్లో

## పూర్తిస్థాయి నివేదిక అందజేయాలి

### - హోంమంత్రి వంగలపూడి అనిత



**అనకాపల్లి అచ్చుతాపురం జనవరి 4 మనసులో మాట..**రాంబిల్లి మండలం, అచ్యుతాపురం, ఎ పి ఎస్ ఇ జడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన పై రెండు రోజుల్లో పూర్తిస్థాయినివేదిక అందజేయాలని హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను అదేశించారు. ఆదివారం ఉదయం ఎ పి ఎస్ ఇ జడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని హోం మంత్రి అనిత, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ పరిశీలించారు. హోం మంత్రి అనిత ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తూ ప్రమాదం ఎలా జరిగిందో కంపెనీ ప్రతినిధులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సంఘటనపై కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కంపెనీలో పరిమితికి మించి కెమికల్స్ నిల్వ చేయడంపై కంపెనీ ప్రతినిధులను ప్రశ్నిస్తూ, ప్రమాదానికి గల కారణాలపై రెండు రోజుల్లో పూర్తిస్థాయినివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిన్న దురదృష్టకరమైన సంఘటన జరిగిందని, ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు తక్షణమే స్పందించారని, ఫైర్ సేఫ్టీ అధికారులు ప్రమాద ఘటన స్థలానికి వెంటనే చేరుకొని మంటలు అదుపు చేయడం జరిగిందన్నారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకుంటున్నామని, సంఘటనకు బాధ్యులైన కంపెనీ ప్రతినిధులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు.

### వేణు ప్రకాష్ మాస్టర్ పదవి విరమణ సందర్భంగా

## గునుపూడి హై స్కూల్ కు పండగ వాతావరణం



**నాతవరం జనవరి4( మనసులో మాట)..** నాతవరం మండలం గునుపూడి హైస్కూల్లో ఈరోజు పండగ వాతావరణం కనిపించింది వేణు ప్రకాష్ మాస్టర్ రిటైర్మెంట్ ఫంక్షన్ సందర్భంగా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు మరియు వేణు ప్రకాష్ మాస్టర్ తో కలిసి ఉద్యోగం చేసిన ఉద్యోగస్తులతో గ్రామ పెద్దలతో ఈ ఆత్మీయత సమావేశం జరిగింది ఈ సమీక్షంలో వేణు ప్రకాష్ మాస్టర్ మాట్లాడుతూ నేను ఫస్ట్ ఉద్యోగం చేసిన గునుపూడి హైస్కూల్లో మళ్లీ నా రిటైర్మెంట్ ఇదే హైస్కూల్లో అవడం నాకెంతో గర్వంగా ఉందని ఇదే పిల్లల మధ్యలో ఈ రిటైర్మెంట్ ఫంక్షన్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని వాపోయారు నేను తీర్చి దిద్దిన పిల్లలు ఎంతో ఉన్నత స్థాయికి వెదగడం నాకు ఆనందంగా ఉందని ఆయన చెప్పారు ఇంత మంది మధ్యలో ఈ రిటైర్మెంట్ ఫంక్షన్ చేసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని వాపోయారు. ఈయన 1963 డిసెంబర్ 29 న అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణ దేవి పేటలో రామారావు మరియు అమ్మజీ దంపతులకు జన్మనిచ్చారు. ఈయన చిన్నప్పుడు నుండి చదువుల్లోనూ నాగరికతలోనూ ముందుండి వారు ఈయన 1993 లో అనకాపల్లి జిల్లా నాతవరం మండలం గునుపూడి గ్రామంలో ఇంగ్లీష్ టీచర్ గా ఉద్యోగంలో చేరారు. ఈ వృత్తిలో 35 సంవత్సరాలు చేశారు. ఈయన గునుపూడి స్కూల్లో టీచింగ్ తో పాటు నాగరికతను సమాజంలో ఎలా ఉండాలి సమాజానికి మనం ఏం చేయాలి మనం ఏమైనా గోలు పెట్టుకుంటే ఎలా సాధించాలని మెలకువలు చెప్పేవారు ఈయన ఆధ్వర్యంలో గునుపూడి హై స్కూల్ కు పచ్చదనం పరిశుభ్ర అనే కార్యక్రమంలో 1998లో జిల్లా స్థాయిలోనే మొదటి స్థానంలోనే నిలబెట్టిన ఘనత ఈయనకే సాటి అందువలన ఈయన రిటైర్మెంట్ ఫంక్షన్ కి ఎక్కడెక్కడనుండో ఈయన దగ్గర చదువుకున్న ప్రతి ఒక్కరు రావడం జరిగింది. ఈ ఫంక్షన్ కి ముఖ్య అతిథిగా గున్నబ్బై మాస్టర్ గారు పాల్గొన్నారు.

## ఎపిఎస్‌పి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ & గేమ్స్ మీట్

### - కమాండెంట్ రవిశంకర్ రెడ్డి

**విజయనగరం, (మనసులోమాట )జనవరి 04:** విజయనగరం జిల్లా ఏపీఎస్పీ ఫిఫ్త్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు స్పోర్ట్స్ & గేమ్స్ మీట్2025 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్పీ కమాండెంట్ వై రవి శంకర్ రెడ్డి తెలిపారు. జనవరి 05వ తేదీన ప్రారంభం కానున్న స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. ముగింపు కార్యక్రమం జనవరి 07న జరగనుండగా, దీనికి జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని కమాండెంట్ వివరించారు.

---




## స్నేహ బంధము ఎంత మధురం

### అది చెదిరిపోదు కరిగిపోదు జీవితాంతం19 89, 90 సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు

మునగపాక, జనవరి 4, మనసులో మాటమునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో 1989 , 90 సంవత్సరంలో 10వ తరగతి చదివిన బ్యాచ్ విద్యార్థులు మునగపాక రాధాకృష్ణ కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. ఎన్నోసంవత్సరాలుగా ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉద్యోగ వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట చేరి ఆత్మీయ సమావేశం చేసుకున్నారు. ఎక్కడెక్కడో ఉండి ఒక చోటికి చేరి ఒకరినొకరు పలకరించి పలకరించి పోయారు. ఆత్మీయ లింగణం చేసుకున్నారు. చిన్ననాటి చిలిపి శ్రేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఏరా పిల్లలు ఎలా ఉన్నారు, ఏమి చేస్తున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది అని కుశల ప్రశ్నలతో ముచ్చటించుకున్నారు. విద్య నేర్పిన గురువులను ఆట పట్టించిన వైనాన్ని నెమరు వేసుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ పాటల పాడుకున్నారు. విద్య నేర్పిన పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మనతో చదువుకున్న కుటుంబాల పిల్లలకు ఇబ్బందులు ఉంటే వారికి సాయం చేయాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం బ్యాచ్ లోని పెంటకోట రమణబాబు ఈ ఆత్మీయ సమావేశానికి అయ్యే ఖర్చును భరించారు.పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం రోజంతా విద్యార్థులంతా ఆనందంతో సందడిగా గడిపారు.

## నాగులపల్లి లో మంచినీటి బోరు ఏర్పాటుకు శంకుస్థాపన

### శంకుస్థాపన చేస్తున్న ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి నేత దొడ్డి శ్రీనివాసరావు



మునగపాక, జనవరి 4, మనసులో మాటఎలమంచిలినియోజకవర్గం మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో శాసనసభ్యులు సుందర విజయ్ కుమార్ ఆదేశాలతోజిల్లా పరిషత్ నుండి రెండు లక్షలు రూపాయలు గ్రాంట్ ద్వారా ఎస్సీ కాలనీలోబోర్ కు శంకుస్థాపన చేయడం ఈకార్యక్రమంలో పాల్గొన్నఎల్లమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ జామి చిన్నమలు,వైస్ ఎంపీపీ చిందాడ దేవి, ఉప సర్పంచ్ గోసాల గోవిందరాజు, మండల టిడిపి సీనియర్ నాయకులు పోలమరశెట్టి నాగు, నీటి సంఘం అధ్యక్షులు దొడ్డి వీర వెంకటరావు,డొక్కా రాజు,మాజీ ఉప సర్పంచ్ మొల్లేటి ఆదినారాయణ, మల్ల అప్పలనాయుడు, మైలిపల్లి అప్పల నరసింహ, పిచ్చుక ఈశ్వరరావు,రాపేటి శ్రీను, డొక్కా మురళి, నేలపల్లి రాజు,డొక్కా మురళి,తోటాడ రాజేష్ తదితరి కూటమి నాయకులు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## వివేకానంద జయంతి సందర్భంగా రాజుపేట లో

# మేలుకొలుపు సమ్మేళనం


**కోటఉరట్ల మనసులో మాట, జనవరి 04..** అనకాపల్లి జిల్లా కోటవుట్ల మండలంరాజుపేటలో సమ్మేళనం జనవరి12న, చత్రపతి శివాజీ హిందూ సేన ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పంచమ వార్షికోత్సవం, మేలుకొలుపు సమ్మేళనం ఈ నెల 12వ తేదీ సోమవారం ఉదయం 6 గంటలకు రామాలయం రాజుపేట దగ్గర నిర్వహించబడనుంది.ఈ గ్రామంలోని ఘనంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూజ్య శ్రీ శ్రవణ చైతన్యానంద చిన్న స్వామీజీ విచ్చేసి ఆశీర్వచనాలు అందించనున్నారు. కోటవురట్ల మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి మేలుకొలుపు బృందాలు ఆ రోజు ఉదయం 6 గంటలకు రాజుపేటలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద చేరి, అక్కడి నుండి స్వామీజీతో కలిసి రామాలయం వరకు శోభాయాత్రగా పాల్గొంటాయి. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు చత్రపతి శివాజీ హిందూ సేన కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నక్కా సత్యనారాయణ అధ్యక్షులు, వేగి శివాజీ ఉపాధ్యక్షులు, శ్రీధరాల తేజ కార్యదర్శి, మద్దు జోగిరాజు, కొత్తలంక నూకలక్ష్మి, సింగంపల్లి వెంకట స్వామి నాయుడు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మునగపాక గ్రామ శాఖ వైఎస్సార్సీపి అధ్యక్షునిగా మల్ల రామ జగన్నాథం



మునగపాక, జనవరి 4, మనసులో మాట మండల కేంద్రం మునగపాక గ్రామ వైయస్సార్సీపి అధ్యక్షునిగా మల్ల రామ జగన్నాథం ని యమించారు. ఈ మేరకు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త, అరకు పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ రామ జగన్నాథాన్ని అభినందించారు. ప్రస్తుతం రామ జగన్నాథం శ్రీ నూకంబిక అమ్మవారి దేవాలయ కమిటీ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. రామ జగన్నాథాన్ని గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించడం పట్ల మునగపాక వైఎస్ఆర్సిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు అన్ని పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు



**దేవరాపల్లి, జనవరి 4, (మనసులో మాట) :** గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ) ను వికసిత్ భారత్ ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ (గ్రామీణ)- వి.బి-జి రామ్ గా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలులోకి తీసుకువచ్చిన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సోమవారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.వి సువర్ణరాజు తెలిపారు. ఈ నూతన చట్టం ద్వారా గ్రామీణ ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం, ఉపాధి కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం, వేతనాల ఆలస్యం జరిగితే పరిహారం చెల్లించే విధానం వంటి కీలక మార్పులు అమలులోకి వస్తాయని ఆయన వివరించారు. గ్రామసభల్లో గ్రామాభివృద్ధి ప్రణాళికలు, నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి అభివృద్ధి అంశాలపై చర్చ జరగనుందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

# జాతర లా సాగిన ఎమ్మెల్యే కొణతాల జన్మదిన వేడుకలు

**కూటమి నేతల అధ్వర్యాన అనకాపల్లి, కశింకోట లలో పలుచోట్ల విస్తృత సేవా కార్యక్రమాల నిర్వహణ**





**అనకాపల్లి, జనవరి 4 (మనసులో మాట):** అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని చేపట్టిన వివిధ కార్యక్రమాలు నియోజకవర్గమంతటా జాతరను తలపించాయి. అనకాపల్లి, కశింకోట మండలాలు తోపాటు పట్టణం లోను ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే పేదలకు వస్త్రాలు పంపిణి, అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరిగింది. తొలుత శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం లో శాసనసభ్యులు రామకృష్ణ పేరిట అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ప్రత్యేక పూజలు చేయించారు. అనకాపల్లి కూరగాయల మార్కెట్లో కూటమి నాయకులు పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక గవరపాలెం పార్క్ సెంటర్లో కూడా పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కొక్కిరాపల్లి లో గల ప్రేమ సమాజంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. కశింకోట మండలం నర్సింగపల్లి జేతుపురెడ్డి తుని లో స్కూల్ పిల్లలకు పుస్తకాలు, అట్టలు పంపిణీ చేశారు. ఉగ్గినపాలెం లో దుప్పట్లు, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పరవాడపాలెం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం జరిగింది. తేగాడ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. కసింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దుప్పట్లు పంపిణీ చేశారు. కోలాటం వారికి చీరలు పంపిణీ జరిగింది. పిసినికాడ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనకాపల్లి 82 వార్డు లో రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గం లోని కూటమి నాయకులు , అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఎమ్మెల్యే రామకృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు శాసనసభ్యులు రామకృష్ణ జన్మదిన వేడుకలు సందర్భంగా వారోత్సవాలు కశింకోట మండలం, అనకాపల్లి పట్టణా లలో జరిపి కబాడ్డీ, క్రికెట్, బాస్కట్ బాల్ వంటి క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అద్యంతం ఎమ్మెల్యే రామకృష్ణ జన్మదిన వేడుకలు జాతర లా సాగాయనే చెప్పాలి.

# మునగపాకను కప్పేస్తున్న మంచు దుప్పటి చలిపులి వనికిస్తోంది



**మునగపాక, జనవరి 4, మనసులో మాట..** మండల వ్యాప్తంగా చలి రోజురోజుకు పెరిగిపోతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దాదాపు 20 రోజులుగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో పిల్లలు వృద్ధులు చలిగాలులకు తట్టుకోలేని పరిస్థితి ఉంది. తెల్లవారు 4:00 నుండి విపరీతమైన మంచు కొరవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని పరిస్థితి కనిపిస్తుంది. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం చలిగాలులో తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఆస్తమా ఇతర రోగాలతో బాధపడుతున్న వ్యక్తులు బయటకు రావద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. తెల్లవారు అయిదు నుండే గ్రామంలోని ప్రధాన కూడళ్లలో చలిమంటలు వేసి వెచ్చదనాన్ని ఆస్వాదిస్తున్నారు. ఉదయం 7 గంటల వరకు రైతులు పొలాల్లోకి వెళ్లే పరిస్థితి కనిపించట్లేదు. విపరీతమైన మంచు పడటంతో ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించడం కష్టంగా ఉంటుందని, అక్కడ అక్కడ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

# బి.ఎన్ రోడ్డు గొయ్యల్లో మోకాళ్లపై కూర్చొని వినూత్న నిరసన



**రావికమతం మనసు మాట జనవరి 4..** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం దొండపూడి గ్రామం వద్ద బి. ఎన్. రోడ్డు దయనీయ స్థితిలో ఉండడంతో స్థానిక ప్రజల ఆగ్రహం చెందుతున్నారు. ఈ రహదారి గొయ్యిలతో నిండిపోయి ప్రయాణం కష్టంగా మారడంతో గ్రామస్థులు సహనాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం దొండపూడి వద్ద బి.ఎన్. రోడ్డుపై గోయ్యల్లో కూర్చొని దీక్ష చేపట్టారు. దీక్షలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. గోవిందరావు మాట్లాడుతూ "ప్రజలు ప్రతిరోజూ ఈ రహదారిపై ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని. గర్భిణీలు గోతుల్లోనే ప్రసవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇప్పటికీ రహదారి పనులు ప్రారంభించలేదని భారీ గ్రానైట్ లారీలు నిరంతరం రాకపోకలు సాగించడంతో, బ్రిటిష్ కాలంలో నిర్మించిన పాత బ్రిడ్జిలు కూడా కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వ, విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ విభాగాలు అక్రమ లారీ రవాణాపై నిఘా పెట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొంగి చంద్రయ్య, వంతల వాసు, స్థానిక రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. కొంతమంది ప్రయాణికులు కూడా దీక్షకు మద్దతుగా నిలిచారు.

# చమ్మ చింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటింటికి రాజ్యాంగ స్ఫూర్తి కార్యక్రమం



**నాతవరం మనసులో మాట జనవరి 4..** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చమ్మచింతలో గల జెపిహెచ్ఎస్‌లో 'ఇంటింటికి రాజ్యాంగ స్ఫూర్తి' కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళా దినోత్సవ సందర్భంగా అమలు చేసిన ఈ ఆదర్శనీయ కార్యక్రమాన్ని హెడ్‌మాస్టర్ కెఎస్ఆర్ ప్రసాద్ ప్రారంభించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు అప్పన రాంబాబు రూపకల్పన చేశారు. ప్రతి విద్యార్థి ఇంటి దగ్గర రాజ్యాంగ ప్రవేశిక ఫోటో రూపంలో ప్రదర్శన చేయడం ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ చాలామందిలో దాని ఆదర్శాలు, విలువలు, లక్ష్యాలపై అవగాహన లేకపోవడాన్ని గమనించి ఈ చర్య తీసుకున్నారు. అందరిలో రాజ్యాంగ పట్ల గౌరవాన్ని పెంపొందించడానికి రూపొందించిన ఈ కార్యక్రమం, రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి రాజ్యాంగ ప్రవేశిక ప్రతులు అందజేయాలని ఉద్దేశంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజల్లోకి దేశ రాజ్యాంగ ఆదర్శాలు చేరాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

**నేడు రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో**

# 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

**ప్రతి వారం రెవెన్యూ క్లినిక్ అన్ని మండలాల్లో అర్జీల స్వీకరణ1100 కాల్ సెంటర్, ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి - ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ వెల్లడి**



**పోలవరం జిల్లా, జనవరి 04 (మనసులో మాట)..** జిల్లా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలవరం ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని చెప్పారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన ఖచ్చితమైన, పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అర్జీదారులు గమనించాల్సిన అంశాలుగతంలో ఫిర్యాదు చేసిన అర్జీదారులు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని తెలిపారు. అర్జీలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అన్ని మండల స్థాయిల్లో పీజీఆర్ఎస్‌జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని మండల కేంద్రాల్లోనే అర్జీలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. 'మీ కోసం' 1100 కాల్ సెంటర్‌కలెక్టరేట్‌కు రాకుండానే ప్రజలు తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో సమర్పించిన అర్జీల స్థితిగతులు తెలుసుకోవడానికి కూడా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అదేవిధంగా ఎవవనశీయుఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగే ఈ రెవెన్యూ క్లినిక్‌కు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా హాజరై వినతులు స్వీకరిస్తారని చెప్పారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలు స్వీకరించేందుకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో హాజరుకావాలని ఆదేశించారు. రైతులు, ప్రజలు తమ భూసంబంధిత, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు**

దేవరాపల్లి, జనవరి 4, (మనసులో మాట) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు (జి.కె) అన్నారు. మండలంలోని గరిసింగి పంచాయితీ చినగంగవరం శివారు రేగులబంద గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కొండలరావు ప్రజలతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గట్రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలను విస్తృతంగా పర్యటించి ప్రజలు సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పలు గ్రామాల్లో ప్రజలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు వున్న నా దృష్టికి తీసుకువస్తే స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తికి, మండల నాయుకులు కిలపర్తి భాస్కరరావు, పెద్దాడ వెంకటరమణకి తెలియజేసి సమస్యలు పరిష్కరిస్తానని కృషి చేస్తానని కొండలరావు అన్నారు.

# ఎస్వీఎస్ కంపెనీని సందర్శించిన హోం మంత్రి అనిత

**కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు**



రాంబిల్లి జనవరి 4 ( మనస్సులో మాట ) అచ్యుతాపురం ఎస్సీజడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ కంపెనీలో జరిగిన అగ్ని ప్రమాద ప్రదేశాన్ని ఆదివారం హోంమంత్రి అనిత ఎమ్మెల్యే సుందర్పు విజయ్ కుమార్ సందర్శించారు. సాయంత్రం ఆ కంపెనీపై పోలీసులు కేసు నమోదు చేశారు.ప్రమాదం జరిగిన పరిస్థితులను కంపెనీ యాజమాన్యాన్ని హోంమంత్రి అడిగి తెలుసుకున్నారు. జరిగిన ప్రమాదం పై వెంటనే నివేదికన ఇవ్వాలని ఆమె ఆదేశించారు. ఈక్కడ ప్రమాదం జరిగిహోం మంత్రి వచ్చిన కంపెనీ ఎండి రాకపోవడాన్ని ఎమ్మెల్యే సుందర్పు విజయ్ కుమార్ ఖండించారు. ఒక దశలో కంపెనీ డైరెక్టర్లు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ యాజమాన్యాలు నిర్లక్ష్యం వల్లే ఇటువంటి అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని లక్షలాది ఆస్తి నష్టాలు తో పాటు పలువురు ప్రాణ ఆపాయస్థితికు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీలో సమగ్ర దర్యాప్తు జరిపిస్తామన్నారు ఎస్వీఎస్ కంపెనీపై చర్యలు తీసుకుంటామన్నారు. సేఫ్టీ అధికారులు సకాలంలో స్పందించడం వల్లే ప్రమాదాన్ని అదుపు చేయగలిగామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ నాయకులు పప్పల నూకన్న దొర, దిమిలి పిఏసిఎస్ అధ్యక్షుడు పొట్లూరి శివశంకర్, పలువురు కార్మికులు అభిమానులు పాల్గొన్నారు

# ఐఏఎస్ క్రికెట్ టోర్నీలో అల్లూరి జిల్లా కలెక్టర్ టీమ్ 'క్లీన్ స్వీప్'




పాడేరు, జనవరి 4 (మనసులో మాట):ఐఏఎస్ క్రికెట్ టోర్నీలో అల్లూరి జిల్లా కలెక్టర్ టీమ్ 'క్లీన్ స్వీప్'ఉత్కంఠభరిత పోరులో విజేతగా నిలిచిన కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ జట్టువిశాఖ వేదికగా హోరాహోరీగా సాగిన ఐఏఎస్ క్రికెట్ టోర్నమెంట్2025 అద్భుతంగా ముగిసింది. విజయవాడ నగరంలోని ఎమ్మెస్కే ప్రసాద్ ఇంటర్నేషనల్ అకాడమీ, కొప్పూరు క్రికెట్ మైదానంలో ఐఏఎస్ అధికారుల మధ్య జరిగిన ఈ టోర్నీలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ నేతృత్వంలోని జట్టు అద్భుత ప్రదర్శనతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఉత్కంఠభరిత పోరులో ప్రత్యర్థి జట్టును మట్టికరిపించి అల్లూరి జిల్లా కలెక్టర్ టీమ్ విజేతగా నిలిచింది. నిత్యం పరిపాలనా బాధ్యతలతో బిజీగా ఉండే ఐఏఎస్ అధికారులు ఈ టోర్నీలో క్రీడాకారులుగా మారి తమ బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జట్టు నాయకుడిగా కలెక్టర్ దినేష్ కుమార్ సమర్థవంతమైన నాయకత్వంతో పాటు కీలక సమయంలో పరుగులు చేసి జట్టు విజయంలో ముఖ్యపాత్ర పోషించారు. విజేతగా నిలిచిన అల్లూరి జిల్లా కలెక్టర్ టీమ్ సభ్యులకు నిర్వాహకులు ట్రోఫీని అందజేసి ఘనంగా అభినందించారు. విజయానంతరం కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఏర్పడే ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు అధికారుల మధ్య సమన్వయం పెంచుకోవడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. 2025 ఐఏఎస్ క్రికెట్ టోర్నమెంట్‌లో తమ జట్టు విజయం సాధించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ పి. రంజిత్ భాషా, కాకినాడ నగర కమిషనర్ రాహుల్ మీనా, పలు జిల్లాల కలెక్టర్లు, ఇతర ఐఏఎస్ అధికారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| --- | --- | --- |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

సోమవారం 5 జనవరి 2026



# పిఠాపురంలో.. జనసేన ‘బరి’ తెగించారు..




**ఉమ్మడి గోదావరి జిల్లాల బ్యూరో (మనసులో మాట) జనవరి 4:** రాష్ట్ర వ్యాప్తంగా ‘జనసేన‘ పార్టీ వేరు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ వేరు. జనసైనికులు వ్యవహార తీరే వేరు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఒక్కరే ఎమ్మెల్యే అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఇక్కడ అందరూ ఎమ్మెల్యే ల్లాగే ఫీలవుతారు. ఫీలైతే మంచిదే. ఎందుకంటే అభివృద్ధి జరుగుతుంది. పట్టణం సుందరంగా తయారవుతుంది. కానీ పిఠాపురంలో ఎమ్మెల్యే గా ఫీలయ్యేది..అజమాయిషీ కోసం. పదవుల కోసం. అధికారం కోసం. అక్రమార్జన కోసం. క్రమశిక్షణకు మారుపేరుగా ఒకప్పుడు చెప్పుకున్న జనసైనికులు..ప్రస్తుతం కొందరి వల్ల అందరిపైనా బురద పడుతోంది. హద్దులు దాటి ప్రవర్తిస్తున్నారు. అసలైన నాయకుల కంటే..మనమే పెద్ద తోపులం..మనం లేకుంటే అసలు జనసేన పార్టీయే లేదని తెగ ఫీలవుతున్న ‘ఆ కొందరి వల్ల‘.. ఏకంగా జనసేన పార్టీకి, ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు, ద్వితీయ శ్రేణి నాయకులకు తలపోటు అంతా ఇంతా కాదు. రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి, దేశ ప్రధాని మదిలో స్థానం సంపాదించుకున్న పవన్ కళ్యాణ్ ప్రాతినిథ్యం వహించే పిఠాపురంలో జనసైనికులు మరెంత క్రమ శిక్షణగా ఉండాలి. నాయకుడి పేరు నిలబెట్టాల్సిన జనసైనికులు (అందరూ కాదు) మన మాటే శాసనం. నేను చెప్పేదే వేదం అన్నట్టు వ్యవహరించడంతో అటు అధికార యంత్రాంగానికి, ఇటు ప్రజలకు, మరో వైపు జనసేన పార్టీ అగ్రనేతలకు కంటిలో నలుసులా తయారయ్యారు.

పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్ష పదవుల ఎంపిక ప్రక్రియ త్వరలో జరగనుంది. దీనికీ వర్గాల కుంపట్లే. జనసైనికులు ఎక్కడికక్కడ మూడు నాలుగు వర్గాలుగా చీలిపోయారు. ఒకరేమో కాకినాడ ఎంపీ మద్దతిస్తున్న అభ్యర్థిని నేనే అంటే, మరొకరు మరొక నేత తాలూకా అని, ఇంకొకరు జనసేనకు అసలు సిసలైన కార్యకర్తను నేనే అని, పవన్ కళ్యాణ్ ను నెగ్గడానికి అహర్నశలూ శ్రమించిది నేనే.. నన్నే గెలిపించమని అభ్యర్థించేది మరొకరు. అంతటితో ఆగుతున్నారా.. ఎంత కావాలో చెప్పు.. నేనిస్తా..మాట మాత్రం తప్పకూడదని ప్రాధేయపడుతున్నారట. పిఠాపురం నియోజకవర్గంలో ఒక మండలంలో అయితే వార్డు ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులను ఒకచోటకు పిలిచి రహస్య భేటీ అట. అక్కడే పవిత్ర గ్రంథాలపై ప్రమాణాలు చేయమని పట్టుబట్టడం. ఓర్నాయనోయ్..ఇదేమి బలవంతపు పెళ్ళిరా అని గగ్గోలు పెడుతున్నారట జనసైనికులు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా మొత్తం నియోజకవర్గం మొత్తం ప్రచారమైపోయింది. పవిత్ర గ్రంథాలపై ప్రమాణాల వ్యవహారం నడిపింది మరెవరో కాదు..కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తాలూకా (అభ్యర్థిని) అని ప్రచారం చేసుకునే వ్యక్తే ఇంతలా దిగజారిపోయి ఎందుకు కంగారుపడుతున్నారో అనే ఆసక్తికర చర్చ నడుస్తోంది. సాక్షాత్తూ ఎంపీయే మద్దతిచ్చారని ప్రచారం చేసుకునేటప్పుడు..మళ్ళా ఈ ఎగస్త్రాలు దేనికని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఎంపీ ఇలా ఎవరికీ మద్దతిచ్చి తమ ఇమేజ్ దిగజార్చుకోరని, ఎవరికి వారే నాయకుల పేర్లు చెప్పుకుని కథలు నడుపుతున్నారని కొందరి అభిప్రాయం.

ఎంపీ మద్దతుదారులమని లేనిపోని ప్రచారం చేసుకుంటూ ఎవరైతే జనసేన పార్టీ విలువలను మంటగలుపుతున్నారో అటువంటి వారి విషయంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్..గట్టి హెచ్చరికలు చేయకుంటే పార్టీ పరువు బజారున పడే ప్రమాదం ఉంది. నాయకులంటే అభిమానం ఉండొచ్చు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలి. కార్యకర్తగా సమాజంలో సేవలు చేసి నాయకుడిలా గుర్తింపు తెచ్చుకోవాలే తప్ప..ఇలా రహస్య సమావేశాలు, డబ్బులు ఎర వేయటం, పవిత్ర మత గ్రంథాలపై ప్రమాణాలు వేయించుకోవడం, కుటుంబ సభ్యులపై ప్రమాణాలు చేయించుకోవడం..ఇదేమి విష సంస్కృతి అని జనసైనికులే సూటిగా ప్రశ్నిస్తున్నారు.

కేవలం పార్టీ మండల అధ్యక్ష పదవికే ఇంతలా ‘కాకినాడ ఎంపీ‘ పేరును ఉపయోగించుకుని ప్రచారం చేసుకుంటున్నారంటే.. రేపొద్దున్న నిజంగా వీరే గెలిచారంటే..గుత్తంగా ఆ మండలాన్ని, పార్టీ శ్రేణులను ఎవరికైనా తాకట్టు పెట్టినా పెట్టేస్తారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. జనసేన పార్టీ అంటే విలువలు, నిబద్ధత, క్రమశిక్షణకు మారు పేరు. అటువంటి పార్టీకి కార్యకర్త అని చెప్పుకోవడమే గర్వకారణం.

ప్రస్తుతం పార్టీ మండల శాఖ అధ్యక్ష పదవికి ఎంపిక కోసం పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను తుంగలోకి తొక్కి.."ఎంపీ గారు మరీమరీ చెప్పమన్నారు.. ఇతగాడికే మద్దతు ఇవ్వాలని".. అంటూ పార్టీకి ఏ విధంగానూ సంబంధం లేని వ్యక్తులు ఆదేశాలు ఇవ్వడం ఏంటీ, దానినే శిలా శాసనంలా భావించి కార్యకర్తలు..‘ఎంపీ గారు తాలూకా అభ్యర్థి‘ అని ఊరంతా టాం టాం చేసుకుంటూ ప్రచారం చేస్తూ..మొత్తంపై కాకినాడ ఎంపీ పరువు నడిబజార్లో పెట్టేస్తున్నారని జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం ఎవరైతే తాము కాకినాడ ఎంపీ తాలూకా అనో, ఎంపీ బలపరుస్తున్న అభ్యర్థి అనో ప్రచారం చేసుకుంటున్నారో..సమగ్ర దర్యాప్తు జరిపి..నిజంగానే అలా ఎవరైనా ప్రచారం చేసినట్టు నిర్ధారణ అయితే..అటువంటి వారు ఎంత ‘వినయ విధేయ రాములైనా‘ నిర్ద్వందంగా పార్టీ నుంచి బహిష్కరించి..పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియ కొనసాగించాలని పిఠాపురం నియోజకవర్గ జనసైనికులు కోరుతున్నారు. అప్పుడే పార్టీ అంటే ఒక గౌరవం, విలువ, నాయకులంటే అభిమానం, విశ్వాసం ఏర్పడుతుందని జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు అంటున్నారు. మరి ఈ విషయంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.



### సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించి జిల్లాకు

## మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

**- ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు**

**అమలాపురం (మనసులో మాట) జనవరి 4:** కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘు రామకృష్ణంరాజు అమలాపురం ఆర్డీవో కే మాధవి కి సూచించారు. ఆదివారం అమలాపురం రూరల్ మండల పరిధిలోని వన్నె చింతలపూడి గ్రామంలో క్షత్రియ సేవాసమితి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయనహాజరయ్యారు. ఈ సధర్భంగా అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె మాధవి ఆయనకు ఘన స్వాగ తం పలికిఈ పుష్ప గుచ్ఛం అంద జేసి, మర్యాద పూర్వకంగా అభి నందనలు తెలియజేశారు. కోనసీమ జిల్లా అధికారులు, వివిధ విభాగాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉప సభాపతి కి సాంప్రదాయ పద్ధతిలో పూల మాలలతో స్వాగతం తెలిపి, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమా లపై అధి కారులు వివరణ ఇచ్చారు. జిల్లా అభి వృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సంక్షిప్తంగా చర్చించి ఉపసభా పతి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్య క్రమా లు క్షేత్రస్థాయిలో సమర్థవంతం గా అమలు పరుస్తూ కోనసీమ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యా తులు తీసుకు రావాలని ఉప సభాపతి అధికారులకు సూచించారు. ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల వర్తింపు ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప సభాపతిని సన్మానించిన ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం (మనసులో మాట) జనవరి 4..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ వన్నెచింతలపూడి గ్రామం లో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును సన్మానించిన కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎంపీ బాలయోగి భారీ గజమాలతో రఘురామకృష్ణంరాజు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో శాసనసభ ఉప సభాపతిని సన్మానించుకోవటం మంచి పరిణామం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న సమయంలో అప్పట్లో ఎంపీగా ఉన్న రఘురామకృష్ణంరాజు చేసిన కృషి ఢిల్లీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన అప్పటి సీఎం జగన్ రెడ్డి అరాచకాలను ఎండకట్టడంలో రఘురామకృష్ణంరాజు పాత్ర కీలకమన్నారు. రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం అప్పటి ఎన్డిఏ పెద్దల సహకారం కోసం రఘురామ కృష్ణంరాజు పరితపించే వారిని ఎంపీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రఘురామ కృష్ణంరాజుకు ఉపసభాపతి పదవిని ఇచ్చారని ఎంపి పేర్కొన్నారు.

## మాధవ్ సమక్షంలో బీజేపి పార్టీలో చేరిన నీరుకొండ



ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 4 కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీరుకొండ సత్యనారయణ ఆయన సతీమణి ప్రస్తుత ఏలేశ్వరం మండల జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి బిజెపి పార్టిలో ఆదివారం చేరారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి. వి. యన్ మాధవ్ విజయవాడ పార్టి కార్యలయం వద్ద కాకినాడ జిల్లా బిజెపి పార్టి అద్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా బిజెపి పార్టిలోకి ఆహ్వానించారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నీరుకొండ సత్యనారాయణ, ప్రస్తుత ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన దక్షతకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుండల సాయి కుమార్, గట్టిం వెంకట రమణ,కొల్లా శ్రీనివాస్,అలమండ మధు, బాలాజీ శంకర్ సింగ్ , ఏడుకొండ మురళి మనోహర్ కేలంగి వీరబాబు, కె విజయ థామస్,లు పాల్గొన్నారు

## ఎవరిస్తున్నారు సమాచారం ?

- ఎవరు రాయిస్తున్నారు ? - స్వపక్ష, విపక్ష నాయకులపై అనుమానాలు

- జనసేన నేతల కలవరపాటు - ‘మనసులో మాట‘ పత్రికా కథనాలపై ఆసక్తికర చర్చ

ఉమ్మడి గోదావరి జిల్లాల బ్యూరోమనసులో మాట, జనవరి 4:గత రెండు మూడు రోజులుగా ‘మనసులో మాట‘ దిన పత్రికలో జనసేన పార్టీ వార్తా కథనాలపై పిఠాపురం నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులలో కలవరపాటు వ్యక్తమవుతోంది. జనసేన పార్టీ ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులలో తీవ్ర చర్చ జరుగుతోంది. అసలు ఈ వార్తలు వెలువడటం వెనుక ఎవరు ఉన్నారు?, ఎవరు రాయిస్తున్నారు?, సమాచారం ఎవరిస్తున్నారు? అనే ప్రశ్నలతో పాటు..అనేక అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ప్రతిపక్ష నేతలేమైనా కావాలని పార్టీకి వ్యతిరేకంగా, పార్టీ పరువు తీయడానికి రాయిస్తున్నారా అనే సందేహాన్ని కూడా ఒకరిద్దరు నేతలు తమ సన్నిహిత వర్గీయుల వద్ద వ్యక్తం చేశారట. అదే విధంగా స్వపక్షానికి చెందిన అసంతృప్తి నేతలు, సీనియర్ కార్యకర్తలు రాయిస్తున్నారా అనే అనుమానాలు కూడా జనసేన పార్టీ నాయకులలో కలగడం సహజం. ఈ అనుమానాలు, సందేహాలు, ఒకరిపై ఒకరు నిఘాలు పెట్టుకోవడం మాట అటుంచి.. ‘మనసులో మాట‘ పత్రికలో ప్రచురితమైన కథనాలలోని అంశాలపై కాస్త లోతుగా దర్యాప్తు చేస్తే..నిజానిజాలు వెలుగు చూస్తాయి. ఇక్కడ ఏ ప్రజాప్రతినిధినీ అగౌరపరచాలనో.. మరొకటో ఉద్దేశం కాదు. అది మా లక్ష్యమే కాదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి పిఠాపురం జనసేన పార్టీ స్థితిగతులు, పార్టీ నేతల పేర్లు చెప్పుకుని చేస్తున్న మోసాలను అధిష్టానం దృష్టికి తీసుకు రావాలన్నదే మా ఉద్దేశం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిథ్యం వహించే పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ పేరు, నాయకుల పేర్లు చెప్పుకుని అడ్డంగా దోచేస్తున్న అక్రమార్కుల బండారం బయట పెట్టాలని, తద్వారా సరిదిద్దేందుకు ప్రయత్నిస్తారనే ఆలోచనతో వరుస కథనాలు ఇవ్వడం జరుగుతోంది. ‘మనసులో మాట‘ వార్తా కథనాలు పట్ల ఒక్క పిఠాపురం నియోజకవర్గం నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు చోట్ల నుంచి జనసేన పార్టీ క్రియాశీలక నేతలు ఫోన్ల ద్వారా, వాట్స్ యాప్ ల ద్వారా అభినందనలు, అలాగే.. ‘అదేంటి గురూ..మరీ ఇలా రాసేస్తే ఎలా..మా దృష్టికి తీసుకు వస్తే..మేము చూసుకుంటాం కదా‘ అంటూ స్నేహపూర్వక మాటలతో కోరడాన్ని గమనిస్తే జనసేన పార్టీ అధిష్టానం ఎంత సీరియస్ గా భావిస్తోందో చెప్పకనే గ్రహించవచ్చు. ‘మనసులో మాట‘ వార్తల క్లిప్పింగ్ ను స్వపక్ష, విపక్ష వర్గీయులతో పాటు ప్రతిపక్ష వైసీపీ శ్రేణులు కూడా జనసేన పార్టీ అగ్ర నేతలకు సామాజిక మాధ్యమాల ద్వారా చేరవేస్తున్నారని తెలిసింది. సంతోషం. ఇప్పటికైనా పిఠాపురం జనసేన పార్టీలో చోటు చేసుకున్న అస్తవ్యస్త పరిస్థితులను, వర్గ విభేదాలు..ముఖ్యంగా పార్టీ శ్రేణులలో గూడుకట్టుకున్న అసంతృప్తిని అర్థం చేసుకుని.. అందుకు గల కారణాలు, పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలనేది మా ‘మనసులో మాట‘.

### మాజీ మంత్రివర్యులు మెట్ల సత్యనారాయణరావు

## ఆశయ సాధనకు కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే ఆనందరావు**



అమలాపురం (మనసులో మాట) జనవరి 4మాజీ మంత్రివర్యులుస్వర్గీయ డా వ మెట్ల సత్యనారాయణరావు 84వ జయంతి సందర్భంగా నల్లవంతెన వద్ద ఉన్న డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు విగ్రహానికి ఎమ్మెల్యే అయితావత్తుల ఆనందరావు పూలమాలలు వేసి ఘన నివాళిలు అర్పించారు. అనంతరం కిమ్స్ ఎదురుగా గల డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు గారి ఘాట్ నందు ఆయన విగ్రహనికి నివాళులు అర్పించి మాట్లాడుతూ ఆయన అందరికి ఆదర్శనీయులని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానని కొనియాడారు. అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మెట్ల సత్యనారాయణ రావు ఎనలేని కృషి చేశారని ఆయన మంత్రిగా ఉన్నప్పుడు నియోజవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలు మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిరాజు ,మెట్ల రమణ బాబు అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ,డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి మరియు మెట్ల అభిమానులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆందోళన దిశగా

## రాజమండ్రి వాతావరణ కాలుష్యం

**- కాలుష్య నియంత్రణకు కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు శూన్యం - మాజీ ఎంపీ మార్గాని భరత్**


**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:**కాలుష్య నియంత్రణ పై కూటమి ప్రభుత్వం ఏమి చర్యలు చేపట్టిందో తెలియదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో రాజమహేంద్రవరంలో కాలుష్య నియంత్రణకు కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలూ చేపట్టలేదని ధ్వజమెత్తారు. సహజంగా మనం వాతావరణ కాలుష్యం గురించి మాట్లాడుకున్నప్పుడు భారత దేశంలో ముఖ్యంగా వినిపించేది ఢిల్లీ మహానగరమని, ఎందుకంటే అక్కడ పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు వాటి నుంచి వచ్చే కాలుష్యం వలన అక్కడి గాలి నాణ్యత సూచిక సుమారు 230 నుండి 250 వరకు ఉంటుందన్నారు. చుట్టు పక్కల ఉన్న హర్యానా చండీఘర్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ తదితర ప్రాంతాల్లో వాతావరణ కాలుష్యం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఎందుకంటే అక్కడ పండించిన పంటలు వరి గోధుమ తదితర పంటలు పూర్తయిన తర్వాత వాటిని కాల్చడం వలన వచ్చే ఆ పొగ వలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని భరత్ వివరించారు. రాజమండ్రి నగరం గురించి మాట్లాడుకుంటే ఆదివారం ఉదయం 11 గంటలకు గాలి నాణ్యత సూచిక ప్రకారం 234 సూచిస్తోందని, ఇప్పుడు గాలి నాణ్యత సూచిక ప్రకారం 187 సూచిస్తోందని



చెప్పారు. గాలి నాణ్యత సూచిక ప్రకారం 0 నుండి 50 వరకు ఉంటే మంచిదని, 50 నుండి 100 వరకు ఉంటే మితంగా ఉందని, 100 నుండి 150 వరకు ఉంటే పూర్ గా ఉందని, 150 నుండి 200 వరకు ఉంటే అనారోగ్యకరంగా ఉన్నదని, 250 పైన ఉంటే ప్రమాదకరంగా ఉన్నదని ఈ సూచిక తెలియపరుస్తుందని భరత్ వివరించారు. అంటే మన రాజమండ్రి సిటీ కాలుష్య తీవ్రత అనారోగ్యకరం నుండి ప్రమాదకరం మధ్యలో ఉందనే విషయాన్ని గ్రహించాలని, ఇది ఆందోళనకరమన్నారు. గతంలో మన నగరంలో కాలుష్య తీవ్రత సున్నా నుంచి 50 మధ్యలో ఉన్న పరిస్థితులు ఉండేవని, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గత 2021 నవంబరు 24న కాలుష్య రహిత ఉత్తమ పది నగరాలు వెలువరించిన జాబితాలో మన రాజమండ్రి సిటీ గాలి నాణ్యత సూచిక 29 తో ఆరవ స్థానంలో నిలిచిందనే విషయాన్ని ఈ సందర్భంగా మార్గాని భరత్ గుర్తు చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితి తీవ్రతరం అవుతోందని, దీనికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యమన్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలో మన రాజమండ్రి నగరం ఎంత సుందరంగా ఉండేదని, కొన్ని వేల మొక్కలను నటించానన్నారు. ‘యువత హరిత‘ పేరిట కొన్ని వేల మొక్కలను నగరం అంతా విద్యార్థుల సహాయ సహకారాలతో నాటించడం జరిగిందని, ఈ రోజు కొన్ని చోట్ల వృక్షాలుగా కూడా మారాయి కానీ ..కొన్నిచోట్ల పబ్లిసిటీ పిచ్చితో ఆ మొక్కల మధ్యలో ఊసలను గుచ్చడం మొక్కలను పెకిలించడం వంటి అనారోగ్యకరమైన చర్యలను ఇటీవల లోకేష్ పర్యటన సందర్భంగా ఈ కూటమి ప్రభుత్వం చేసిందని ఆరోపించారు. ఇప్పటికే ఈ కాలుష్యం తీవ్రత ఇంత ప్రమాదకరంగా ఉంటే రాబోయే రోజులలో గోదావరి పుష్కరాలు రానున్నాయని, కొన్ని కోట్ల మంది ప్రజలు ఇక్కడికి రావడం జరుగుతుంది.. అప్పటికి పరిస్థితి ఎంత ఘోరాతి ఘోరంగా మారనుందో మన ఊహలకే అందటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున, ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్టు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రకృతి ఆరాధన సనాతన ధర్మంలో ఒక భాగం

**-హిందూ సమ్మేళనంలో పరవస్తు సత్య గోపీనాథ్ దాస్ ప్రభుజీ**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:** పుణ్య నదుల్లో స్నానం చేయడం, ఆరాధించడం వలన అనుగ్రహం పుణ్యఫలం లభిస్తుందని ఇస్కాన్ ప్రభుజీ పరవస్తు సత్య గోపీనాథ్ దాస్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల వేడుకలలో భాగంగా దేవిచౌక్ సెంటర్లో ఆదివారం రాత్రి హిందూ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుజీ మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించడం సనాతన ధర్మంలో ఒక భాగమన్నారు. ప్రకృతి బాగుంటే మనం కూడా బాగుంటామని అన్నారు. సోము మాట్లాడుతూ విదేశీ మోజు తగ్గించుకుని, స్వదేశీ భావన పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి భావాలను, జాతీయ భావాలను ఆర్ఎస్ఎస్ పెంపొందిస్తోందని వివరించారు. కార్యక్రమంలో హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు. భజన, దేశభక్తి గీతాలు, భరతనాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.


మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# శ్రీపాదా.. దయరాదా?!

- సోషల్ మీడియా వేదికగా 'గొప్పలు' దేనికీ..
- ఎవరిని మభ్య పెట్టడానికి? - భక్తులకు ఏ లోటూ లేదా..
- పెళ్ళి భోజనంలా వడ్డిస్తారా..విందు భోజనమా..నవ్విపోదురు గాక
- భక్తులకు ఉచిత రూములు ఎక్కడ?
- వివరాలు తెలియజేసే బోర్డు ఎందుకు పనిచేయడం లేదు..నో రిప్లై
- దేవదాయ శాఖ ఆధీనంలోకి వచ్చిన ఈ ఆరేడేళ్ళలో ఎంత అభివృద్ధి జరిగిందో చెప్పగలరా?


అన్నదానం కౌంటర్ లో నగదు కానుకల రూపంలో చెల్లిస్తున్న భక్తులు..



ఆదివారం భక్తులకు వడ్డించిన అన్నప్రసాదం..


రాత్రిపూట టిఫిన్ పేరిట దేవస్థానం వారి ఏర్పాటు చేసిన మెనూ


అదనపు అన్నదానం భవనంలో కుర్చీలు లేక కింద కూర్చుని భోజనం చేస్తున్న మహారాష్ట్ర భక్తులు..


ఆలయంలో వసతి గదులు ఎన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపే బోర్డు పనిచేయని వైనం..

**ఉభయ గోదావరి జిల్లాల బ్యూరో మనసులో మాట, జనవరి 4:**పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం అభివృద్ధి అంతలేదు..ఇంతలేదంటూ ఈ నెల 3వ తేదీన మీడియా గ్రూపులలో ఒక పత్రికా ప్రకటన చక్కర్లు కొట్టింది. ఇది ఎవరు, ఎందుకు పోస్టు చేశారో తెలియదు. సందర్భం కూడా లేదు. ఆ పత్రికా ప్రకటన మొత్తం ప్రస్తుత ఈవోకు ఓ సన్మాన పత్రంలా అనిపించింది. ఆ ప్రకటన సారాంశం ఏమిటంటే.. గతంలో ఎప్పుడూ జరగనంత అభివృద్ధి దేవదాయ శాఖ ఆధీనంలోకి వచ్చాక ఊహించనంతగా జరిగిపోయిందని.. అన్నిటికన్నా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. పూర్తి పారదర్శకంగా భక్తుల సేవకు పెద్ద పీట వేస్తున్నట్టు పేర్కొనడం. ఈవో ఆర్ సౌజన్య ఈ ఆలయ అభివృద్ధికి పలు చర్యలు చేపట్టారని ఆ ప్రకటనలో సదరు అభిమాని ఎంతో గొప్పగా తెలిపారు. ప్రధానంగా భక్తులకు ఉచిత వసతి సౌకర్యం, భోజన సదుపాయాలను గూర్చి మరీ ఎక్కువ చేసి చెప్పడం హాస్యాస్పదంగా అనిపించింది. పిఠాపురం పట్టణ వాసులు ఆశ్చర్యపోతున్నారు. భక్తులైతే విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న అన్న ప్రసాదం అంటే.. అక్కడ నిత్యం ఏర్పాటు చేస్తారని తెలుసు. కానీ..పెళ్ళి భోజనంలా నాలుగైదు రకాల కూరలు, సాంబారు, రసం, మజ్జిగ, స్వీటు, హాటు..నిత్యం ఇవన్నీ భక్తులకు వడ్డిస్తున్నారని పేర్కొనడం పెద్ద జోక్. ఎక్కడా, ఎవరికి సమకూరుస్తున్నారో తెలియదు. ఆదివారం భక్తులకు అన్నంతో పాటు ఒక కూర, ఒక పప్పు, ఒక స్వీటు, సాంబారు, మజ్జిగ. అంతే. స్వామి వారి అన్నప్రసాదం అని కళ్ళకు అద్దుకుని నోట్లో పెట్టుకుని..స్వామి క్షమించు అని తినలేక అక్కడున్న డస్ట్ బిన్లో పారేశారు. మరి నాలుగైదు రకాల కూరలు..పెళ్ళి భోజనంలా తయారు చేసిన విందు భోజనం ఎవరింటికి పంపారో, పంపిస్తున్నారో దేవస్థానం అధికారులకే తెలియాలి. ఈ ఆలయంలో స్వామివారికి నిర్వహించే పూజలు, హోమాలను విమర్శించడం లేదు. పండితులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఆ విషయంలో ఏ లోటూ ఇక్కడ అర్చకులు స్వామివార్లకు రానీయరు. అంత వరకూ ఓకే. కానీ భక్తులకు 'ఉచిత' వసతి ఏర్పాట్లపై ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోరు అనేది జగమెరిగిన సత్యం. పత్రికా ప్రకటనలో పేర్కొన్నట్టు నిజంగా భక్తులకు ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తే..బయట రాష్ట్రాల నుంచి వచ్చే వందలాది భక్తులు ఆలయానికి సంబంధం లేని ఇతర ప్రైవేటు రూములు, లాడ్జిలను ఎందుకు ఆశ్రయించాల్సి వస్తోందో ఆలయ అధికారులు, ఈఓకు వకల్తా పుచ్చుకుని పత్రికా ప్రకటన విడుదల చేసిన వారైనా వివరిస్తే మంచిది. పెద్ద పెద్ద దేవస్థానాలలో మాదిరిగా.. ఇక్కడ కూడా ఎక్కడ ఎన్ని రూములు భక్తులకు అందుబాటులో ఉన్నాయో తెలియజెప్పే బోర్డులు లేదా డిస్ ప్లే లో స్పష్టంగా వెల్లడిస్తే బాగుంటుంది. డిస్ ప్లే ఉంటుంది. పనిచేయదు. ఇదో పెద్ద స్కామ్. రూముల వివరాలు భక్తులు అడిగితే సరైన సమాధానం చెప్పే వారు ఉండరు. కనీసం ఫోన్ నెంబరుకు స్పందించరని భక్తుల ఆవేదన. శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం పర్యవేక్షణలో ఒకటో రెండో గదులు కాదు..ఏకంగా 70-80 గదులు, 15 హాల్స్ ఉన్నాయి. ఇవన్నీ భక్తులకు ఉచితంగానే ఇచ్చేందుకు దేవదాయ శాఖ ఆధీనంలోకి రాకముందు, వచ్చిన తరువాత భక్తులు నిర్మించినవి తప్పిస్తే..దేవదాయ శాఖ ఆధీనంలోకి వచ్చిన తరువాత ఒక్క గది కూడా నూతనంగా నిర్మించలేదని స్థానికులు చెబుతున్నారు. శ్రీపాద శ్రీవల్లభ సంస్థానానికి చెందిన రూములన్నీ సరైన నిర్వహణ లేకుండా ఖాళీగా ఉంటాయి. అదే వీధిలో చాలామంది భక్తుల కోసం వసతి సౌకర్యాలు అద్దెకు కల్పిస్తున్నారు. అలాగే పిఠాపురం పట్టణంలో లాడ్జీలు భక్తులతో కిటకిటలాడుతూ కనిపిస్తాయి. పిఠాపురం మహా పుణ్య క్షేత్రం.. శ్రీపాద భక్తులకు సౌకర్యాలు శూన్యం..పిఠాపురం మహా పుణ్యక్షేత్రమే. దేశం నలుమూలల నుంచి అశేష సంఖ్యలో భక్తులు


మరి అంత రుచిగా లేకపోవడంతో చెత్త బుట్టలో ఆహారాన్ని వేస్తున్న భక్తులు..

వస్తుంటారు. ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా.. మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి నిత్యం విశేష సంఖ్యలో వస్తుంటారు. అదే దత్తజయంతి తదితర విశేషమైన రోజుల్లో అయితే మూడు నాలుగు రోజుల ముందు నుంచే వేలాదిగా భక్తులు పిఠాపురం వచ్చి, స్వామి సేవలో నిమగ్నమవుతారు. గురు చరిత్ర, శ్రీపాద వల్లభ చరితామృతం, దత్త చరిత్ర, దత్త పురాణం..ఇత్యాది గ్రంథాలు స్వామి సన్నిధిలో పారాయణం చేసుకుంటారు. ఎంతో భక్తితో వచ్చే భక్తుల సౌకర్యాలకు దేవదాయ శాఖ ఎటువంటి శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ భక్తుల నుంచి విరాళాల రూపంలో వచ్చే లక్షలాది రూపాయలు స్వీకరించడంలో చూపించే శ్రద్ధలో కనీసంలో కనీసం..ఒక వంతు చూపినా భక్తులు సంతోషిస్తారు. ఇప్పటికైనా దేవదాయ శాఖ అధికారులు దృష్టి సారించి, శ్రీపాద శ్రీవల్లభ సంస్థానానికి వచ్చే భక్తుల కానుకలు, విరాళాలు అడ్డదార్లలో చేతులు మారకుండా చూడాల్సిన అవసరం ఉంది. అలాగే ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వచ్చే సుదూర ప్రాంత భక్తులకు కనీసం ఉచిత వసతి, భోజన సౌకర్యాలు సంతృప్తికరంగా కల్పిస్తే అదే పదివేలని పిఠాపురం పట్టణ వాసులు, భక్తులు అంటున్నారు.



## వ్యాపారస్తులంతా సంక్రాంతికి సహకరించండి

**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 4:** పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) పీడీ ఎ. శ్రీనివాసరావు అధ్యక్షతన పాడా కార్యాలయంలో ఆదివారం పిఠాపురం మునిసిపాలిటీ పరిధిలోని చాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక వ్యాపార సంఘం) ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాబోయే సంక్రాంతి పండుగ సంబరాల నిర్వహణపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో పాడా పీడీ ఎ. శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్ యన్. కనకారావు, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా పట్టణంలోని వర్తక వ్యాపార సంస్థల యజమానులు తమ దుకాణాలను ఆకర్షణీయమైన లైటింగ్లు,రంగులతో అలంకరించాలని, తద్వారా పండుగ వాతావరణాన్ని మరింత పెంచాలని వారు సూచించారు. అలాగే, పండుగ సమయంలో ప్రజల రద్దీ, వాహనాల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మునిసిపల్,పోలీసు అధికారులకు పూర్తి సహకారం అందించాలని వ్యాపార సంఘం ప్రతినిధులను కోరారు. పాడా పీడీ సూచనలకు సానుకూలంగా స్పందించిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, సంక్రాంతి సంబరాలకు తమ తరపున పూర్తి సహకారాన్ని అందిస్తామని, అధికారులు కోరిన విధంగా అన్ని సూచనలను పాటిస్తామని హామీ ఇచ్చారు.

## టీడీపీ సంస్కృతి... సాంప్రదాయాలకు విలువ ఇస్తుంది

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- మూడవ రోజు ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు



రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సంస్కృతీ సాంప్రదాయాలకు విలువ ఇస్తుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భవాని ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి రంగవల్లుల (ముగ్గుల) పోటీలు మూడవ రోజు ఉత్సాహంగా జరిగాయి. స్థానిక 21, 22, 23, 24, 25, 31 డివిజన్లలో నిర్వహించిన ఈ పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా డివిజన్లలోని ముగ్గులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కేవలం మహిళలను ఉత్సాహ పరిచేందుకే ప్రతి ఏటా తమ భవాని ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. "టీడీపీ పార్టీ ఓట్లు కోసం పండుగలు చేయదన్నారు. సంప్రదాయాలను గుర్తు చేస్తూ ప్రజలకు చేరువగా ఉంటుందన్నారు. ప్రజల ఆనందం కోసం, సమాజంలో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే లక్ష్యం" అని అన్నారు. నగర అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయని, బ్లేడ్, గంజాయిపై కఠిన చర్యలు తీసుకుని నియంత్రించినట్లు తెలిపారు. ప్రజల భద్రత తమ బాధ్యతగా తీసుకున్నామని, అవసరమైతే రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేస్తున్నామని చెప్పారు. మహిళల రక్షణార్థం ప్రారంభించిన మీ భద్రత మా బాధ్యత, 'మహిళ రక్షక్' కార్యక్రమం రాష్ట్రంలో ప్రత్యేకమైనదని, ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి రక్షణ కల్పిస్తారని వివరించారు. నగరంలోని ప్రతి డివిజన్లో విద్యుత్తు సమస్యలతో పాటు స్థానికంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. పార్కులను అందంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ప్రేమ, సహకారం తమకు ప్రేరణనిస్తోందని ఆయన అభినందించారు. కాగా ఆయా డివిజన్లలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. కోడి పందాలు, గొబ్బెమ్మలు, హరి దాసులు, భోగి మంటలతో సంక్రాంతి శోభను ముందే తీసుకువచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన ప్రసాద ట్రస్ట్ కు రూ.50 వేలు విరాళం



**అయినవిల్లి (మనసులో మాట) జనవరి 4..** ప్రసిద్ధి చెందిన అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య న్నదాన ప్రసాద ట్రస్ట్ కు రూ. 50,000 విరాళాన్నితాడేపల్లిగూడెం వాస్తవ్యులు చాగంటి శకుంతల కుటుంబ సభ్యులు అర్చకులకు అందజేశారు. ఆదివారం శకుంతల కుటుంబ సభ్యులు విగ్నేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన ప్రసాద ట్రస్ట్ కు 50,000 విరాళాన్ని ఆలయ అర్చకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రంలతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.



## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి..

- జనవరి 5న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్

కాకినాడ( మనసులో మాట )జనవరి 4ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జనవరి 05న యధావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జనవరి 5 తేది న, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించ బడుతుందన్నారు. పీ జీ ఆర్ ఎస్ కి రాలేని అర్జీదారులు వారి యొక్క అర్జీలు Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరవ్వాలని తెలిపారు. జిల్లా వాసులు పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వంగా గీత మండిపాటు



**పిఠాపురం (మనసులో మాట) జనవరి 4:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ తీరుపై మాజీ ఎంపీ వంగా గీత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం పిఠాపురం వైఎస్సార్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఆలయాల భద్రతపై ఆందోళన:తిరుమల తిరుపతి దేవస్థానంలో భద్రతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వంగా గీత విమర్శించారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ గోపురంపైకి ఒక వ్యక్తి ఎక్కి చిందులు వేయడం దురదృష్టకరమని, అక్కడ భద్రతా వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో ఈ ఘటన నిదర్శనమని మండిపడ్డారు. అలాగే విజయవాడ దుర్గమ్మ గుడిలో విద్యుత్ బిల్లులు చెల్లించలేదనే నెపంతో కరెంట్ సరఫరా నిలిపివేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులపై ఆర్భాటాలుగత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయం పనులను దాదాపు పూర్తి చేస్తే, నేడు కూటమి ప్రభుత్వం తామేదో చేస్తున్నట్లు ఆర్భాటాలు ప్రదర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో జరిగిన అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకోవాలని చూడటం సరికాదన్నారు. ప్రభుత్వ ఖజానాకు నష్టంరైతులకు మేలు చేసే ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి రీ-సర్వే నిర్వహించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారని ఆమె గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం పాత పుస్తకాలను రద్దు చేసి, మళ్లీ కొత్తగా ముద్రించడం ద్వారా ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం మోపుతోందని విమర్శించారు. రైతులను మభ్యపెట్టడం మానుకుని, వారి సంక్షేమంపై దృష్టి సారించాలని వంగా గీత డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకినాడలో ఘనంగా ప్రపంచ బ్రెయిలీ డే వేడుకలు..



**కాకినాడ (మనసులో మాట)జనవరి 4..** 217వ లూయిస్ బ్రెయిలీ జన్మ దినాన్ని పురస్కరించుకుని విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ బ్రెయిలీ డే వేడుకలు కాకినాడ జేఎన్టీయూ అల్లూమ్ని ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మ, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఎ.వై శ్రీనివాసు వివిధ అంధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ గారి చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ జన్మ దినం సందర్భంగా అంధ విభిన్న ప్రతిభావంతులతో కలిసి కేకు కట్ చేశారు. కాకినాడలో విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించు చున్న బ్రెయిలీ ప్రెస్ ద్వారా ముద్రించిన 2026 బ్రెయిలీ లిపి క్యాలెండర్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ కళ్ళు కనిపించని వారికి భవిష్యత్తుపై ఆశ కల్పిస్తూ లూయిస్ బ్రెయిలీ జ్ఞాన జ్యోతిని వెలిగించారన్నారు. కేవలం స్పర్శతోనే అక్షరాలను గుర్తు పట్టి అంధులకు ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకునే విధంగా ఓ భాషను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత లూయిస్ బ్రెయిలీకి దక్కుతుందని బ్రెయిలీ లిపి ద్వారా ఎందరో అంధులు చదువుకుంటున్నారని ఆమె తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ.. ప్రపంచానికి లూయి బ్రెయిల్ అందించిన సేవలకు గాను ఐక్యరాజ్యసమితి 2018లో లూయి బ్రెయిన్ జన్మదినాన్ని ప్రపంచ బ్రెయిలీ డే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. బ్రెయిలీ లిపి ద్వారా అంధులు స్వతంత్రంగా చదవడం, రాయడం, నేర్చుకోవడం, పని చేయడం సాధ్యమవుతుందని, ఇది వారి మానవ హక్కుల సాధనకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రపంచ బ్రెయిలీ డే పురస్కరించుకుని అంధ విద్యార్థులకు ఈ నెల 2న నిర్వహించిన వివిధ రకాల పోటీలలో ప్రథమ, ద్వితీయ తృతీయ విజేతలకు సర్టిఫికెట్స్, మెమొంటోస్ ఎమ్మెల్సీల చేతుల మీదుగా ప్రధానంమీదుగా ప్రధానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంధ ఉద్యోగులకు మరియు అంధ సంక్షేమ సంఘాల ప్రతినిధులను దుశ్శాలువ, మెమెంటోలతో సత్కరించారు



## బిజెపి పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా నరసింహారావు

పల్నాడు, జనవరి 4, (మనసులో మాట): అమరావతి, బిజెపి పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా అమరావతి మండల పరిధిలోని ముత్తాయపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త నారాయణదాసు. నరసింహారావు ఎన్నికైనారు. గత కొన్ని సంవత్సరాలుగా బిజెపిలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ బిజెపి సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పనిచేస్తున్న నరసింహా రావును గుర్తించి పార్టీ జిల్లా నాయకత్వం కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర పార్టీ నాయకులకు, జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులునాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ మోర్చా పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యునిగా జిల్లాలో బీసీ సామాజిక వర్గాలలో పార్టీ బలోపేతానికి ఛాయ శక్తుల కృషి చేస్తానని నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా నరసింహారావును పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి అభినందించారు.

## రాజవరం – పొదాలాడ రహదారి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట (మనసులోమాట) జనవరి 4..** ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పనిచేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారులను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆదివారం రూ.3.90కోట్ల రాష్ట్ర హైవే ప్లాన్ నిధులతో నిర్మించనున్న రాజవరం – పొదాలాడ రహదారి అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బొబ్బర్లంక , వద్దిపర్రు రహదారి గుంతలతో అధ్వాన్నంగా ఉందని మరమ్మతుల నిమిత్తం రూ. 70లక్షలు మంజూరు అయ్యాయని, జీవో రావాల్సి ఉందన్నారు. అయినా కాంట్రాక్టరు ను తాను స్వయంగా సంక్రాంతి పండుగ లోపు మరమ్మతులు చేయమని కోరారని, పనులు మొదలుపెట్టారని అన్నారు. ఈ రహదారిని వెడల్పు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రహదారి వెడల్పు చేయడానికి రూ.35 కోట్ల సెంట్రల్ రోడ్ ఫండ్ నిధుల కోసం కూడా ప్రయత్నిస్తున్నట్లు, త్వరలో మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. ఆత్రేయపురం ప్రాంతాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు ఈనెల 11,12,13 తేదీల్లో నిర్వహించనున్న ఆత్రేయపురం ఉత్సవాలు, డ్రాగన్ పడవ పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సావిత్రిబాయి పూలే సాక్షిగా

# సామూహిక అక్షరాభ్యాసం

- బహుజనులంతా ఇకపై పిల్లలకు ఇలాగే అక్షరాభ్యాసం చేయించాలి
- పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు నయనాల కృష్ణారావు
- ఘనంగా సావిత్రీబాయి పూలే 195 వ జయంతి
- ఐదుగురు ఉపాధ్యాయినులు,ఇద్దరు నర్సులకు, హాస్టల్ వార్డెన్ కు సావిత్రిబాయి విద్యా సేవా పురస్కారాలు
- ఇద్దరు ముస్లీం టీచర్లకు ఫాతిమా షేక్ పురస్కారం-ఆత్మీయ సత్కారం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:** దేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని పురస్కరించుకుని పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు నయనాల కృష్ణారావు ఆధ్వర్యంలో జోతిబా పూలే, సావిత్రి బాయి పూలే, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాల సాక్షిగా 12 మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. రాజమహేంద్రవరం పూలే– అంబేడ్కర్ భవన్ లో జయంతి కార్యక్రమాన్ని వినూత్న రీతిలో నిర్వహించారు. ఇకపై బహుజనులంతా తమ పిల్లలకు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే, మహాత్మా జ్యోతిబా పూలే, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాల సాక్షిగా అక్షరాభ్యాసం చేయిస్తే వారంతా ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని వక్తలు ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ లైఫ్ లైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భానుమతి మాట్లాడుతూ ఈ దేశ మెజారిటీ ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లకు (మూల్ నివాసీలకు) మనుధర్మ శాస్త్రం ప్రకారం సమస్త మానవ హక్కులు నిరాకరించబడిన పరిస్థితులలో ప్రధానమైన విద్యను అందించడానికి పూలే స్థాపించిన పాఠశాలలో అస్పృశ్య బాలికలకు పాఠాలు చెప్పడం ద్వారా సావిత్రీబాయి పూలే ఆధునిక భారతీయ తొలి ఉపాధ్యాయిని అయ్యారని, అటువంటి మహోన్నత వ్యక్తి జయంతిని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న పూలే సామాజిక చైతన్య వేదికను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. మరో అతిథి సత్య గ్రూప్( స్కాన్) అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ అసమానతల సమాజానికి కారణభూతమైన వర్ణ, కుల వ్యవస్థలను రద్దు చేయాలనే మన ముందు తరం పెద్దలు (పూలే నుండి అంబేడ్కర్ వరకు) ఆశయాలకు అనుగుణంగా మనం పనిచేయాలన్నారు. తద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్నీసుపేట్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కోళ్ళ అచ్యుత రామారావు (బాబు) చేతుల మీదుగా 5గురు టీచర్లు, ఇద్దరు నర్సులు, ఒక హాస్టల్ వార్డెన్ కు " సావిత్రీబాయి విద్యా –సేవా పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించారు. ప్రముఖ వ్యాపారవేత్త జహీర్ అహమ్మద్ ఇద్దరు ముస్లిం టీచర్లకు "ఫాతిమా షేక్ అవార్డు" ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. సావిత్రిబాయితో పాటు ఆనాడు మహిళలకు విద్యాబోధన చేసిన ఫాతిమా షేక్ పేరున మైనారిటీ టీచర్లకు కూడా పురస్కారాలు అందచేయడం ఎంతో సముచితంగా ఉందని వక్తలు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు గ్రహీతలు కే ఉషాపద్మశ్రీ, దూనబోయిన స్వర్ణలత, పీ శ్రీలక్ష్మి, వీ మౌనిక, ఎస్ హేమలత, మహమ్మద్ సత్తారున్నీసా, నురుకుర్తి ప్రభావతి, వీ ధనేశ్వరి, డీ రాణీ శకుంతల, సయ్యద్ రజియాలను ఘనంగా సత్కరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో పూలే గురించి, పూలే ఆదర్శాలు, భావజాలం గురించి తొలిసారిగా ప్రచారం చేయడంతో పాటు రాజమండ్రిలో జోతిబా పూలే తొలి కాంశ్య విగ్రహం ఏర్పాటు చేయించడంతో పాటు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు పూలే జయంతి వర్ధంతులను అధికారికంగా చేసేందుకు ఎంతో కృషి చేసిన పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు నయనాల కృష్ణారావు సేవలను వక్తలు కొనియాడారు. ఇప్పుడు బహుజనులంతా తమ పిల్లలకు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే, మహాత్మా జ్యోతిబా పూలే, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలు చిత్రపటాల సాక్షిగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించాలని సంచలన ఆలోచనలతో ముందుకు రావడం అభినందనీయం అన్నారు.

## సావిత్రిబాయి పూలే విద్యా - సేవ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:** మాతా సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా పూలే సామాజిక చైతన్య వేదిక ప్రకటించిన విద్యా –సేవ అవార్డును అందుకున్న ప్రభుత్వ బీసీ సంక్షమ కళాశాల బాలికల వసతి గృహ అధికారిణి డీ రాణి శకుంతలను ఘనంగా సత్కరించారు. స్థానిక సీతంపేట ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో ఉదయం 10 గంటలకు ఎస్సీ ఎస్టీ బీసీ ఉద్యోగులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఈ అవార్డు ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో కళాశాల బాలికల వసతి గృహ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తయారు చేసేందుకు ఉన్నతాధికారుల సహాయంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఉద్యోగ నాయకులు ఎంపీడీ కృపావరం, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, ఉసురుమర్తి రామారావు, జెళ్ళ శాఖ సతీష్, అద్దాల కుమార్ బాబు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఇర్రిపాక శివకేశవ ఆలయంలో

## నెల రోజుల పాటు ధనుర్మాస పూజలు



**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 4..** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేశవుల ధనుర్మాసం సందర్భంగా డిసెంబర్ 16వ తేదీ నుండి జనవరి 13 వరకు వేద పండితులు కామేశ్వర శర్మ, నాగేశ్వర శర్మ, దత్తు శర్మ ఆధ్వర్యంలో శ్రీవారికి ధనుర్మాస పూజలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, యాగశాలలో శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి పూజలు, నారాయణ యాగం, గ్రామోత్సవం తదితర సేవలు సేవలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధనుర్మాస పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు, ఆగమ శాస్త్ర నిపుణులు, పూజారులు శ్రీవారికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ధనుర్మాసం అంటే శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం. సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశించినప్పుడు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది ధనుర్మాసం డిసెంబర్ 16, 2025 నుంచి జనవరి 14, 2026 వరకు ఉంటుంది అని ఈ నెల రోజులు ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో ప్రత్యేక పూజలు నారాయణ యాగం నిర్వహిస్తున్నామని అన్నారు. ధనుర్మాసం ఎంతో విశిష్టత కలిగిందనిఈ మాసంలో శ్రీమహావిష్ణువును మధుసూదనుడు పేరుతో పూజిస్తారు. ధనుర్మాసంలో తిరుప్పావై పారాయణం, గోదా కళ్యాణం, తులసి పూజలు చేస్తారు. ఈ మాసంలో విష్ణు ఆలయాల్లో విశేష పూజలు జరుగుతాయిధనుర్మాసంలో చేసే పూజలు, వ్రతాలు సకల శుభాలను కలుగజేస్తాయని భక్తుల నమ్మకం. అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆయన వెంట జ్యోతుల వీరభద్రరావు, మండపాక అప్పన్న దొర, అడపా నానాజీ, సుర్ల అప్పారావు, రఘురామరాజు, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.




### చమురు కోసమే వెనిజులాపై

# అమెరికా దాడి

-జనవరి 18 న ఖమ్మంలో జరిగే సీపీఐ వందేళ్ళ ముగింపు సభను విజయవంతం చేయండి

-మార్చి 16, 17 తేదీలలలో రాజమండ్రిలో నిర్వహించే మున్సిపల్ యూనియన్ మహాసభలను జయప్రదం చేయండి

-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:చమురుపై పెత్తనం కోసం తమకు పక్కలో బల్లెంలా నిలిచిన వెనిజులాపై అమెరికా దారుణంగా విరుచుకు పడిందని, శనివారం తెల్లవారు జామున రాజధాని కారకస్ నగరంపై అమెరికా సైనిక బలగాలు పెద్ద ఎత్తున దాడులు జరిపాయని అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను దేశం నుంచి తరలించాయని.. ఇది హేయమైన చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్థాయి సమావేశం యూనియన్ అధ్యక్షుడు రెడ్డి రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ పెద్ద ఎత్తున సైనిక బలగాలను మోహరించినట్టపదాతి, నావికా, వైమానిక బలగాలను అప్రమత్తం చేసి వెనిజులా గడ్డపై అమెరికా బలగాలు విచక్షణారహితంగా దాడులకు బరితెగించడం దారుణం అన్నారు. వారి యుద్ధ విమానాల నుంచి క్షిపణులు, రాకెట్లు ప్రజల ఆవాసాలపై విరుచుకుపడటం శోచనీయం అన్నారు. పేద ప్రజలకు అండ సీపీఐ అజెండా అని, దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు.సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడుదారీ వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)దని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబరు 26న ఆవిర్భవించి నేటితో 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని, దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందని అన్నారు. గ్రామాల్లో సీపీఐ గ్రామ శాఖల సమావేశాలను నిర్వహించి నూతన సభ్యత్వం, సభ్యత్వ పునరుద్ధరణ చేయాలని అన్నారు. ప్రజల్లోకి పార్టీ నాయకులు శాఖ సమావేశాల ద్వారా పార్టీ చరిత్రను ప్రజలకు తెలిసేలా కార్యకర్తలను చైతన్యం చేయాలని సూచించారు. మార్చి 16, 17 తేదీలలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు రాజమండ్రిలో జరుగుతున్నాయని, వీటిని కార్మికలోకం జయప్రదం చేయాలని మధు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డీ దుర్గమ్మ, బంగారు గిరి, గూడపు గిరి, కాకి శారద, పీ పోలమ్మ, అల్లం బాలు తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటరీ కరస్పాండెంట్ కీర్తిశేషులు గొలుగూరి బాపిరాజుకి అనుయాజుడు ఘనంగా జరిగిన జిబిఆర్ డిగ్రీ కళాశాల నాన్ టీచింగ్ రాజారెడ్డి పదవీ విరమణ





**అనపర్తి (మనసులో మాట) జనవరి 4:** జిబిఆర్ డిగ్రీ కళాశాల అనపర్తి నందు సుమారు 42 సంవత్సరములు అంకితభావంతో పనిచేసి, తదుపరి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పి ఆర్ డిగ్రీ కళాశాల కాకినాడ మరొక మూడు సంవత్సరములు ఫిజిక్స్ ల్యాబ్ అసిస్టెంట్ గా పనిచేసి, అందరి అభిమానం పొంది డిసెంబర్ 31 వ తారీఖున పి ఆర్ కళాశాల కాకినాడ నందు పదవీ విరమణ చేయడం జరిగింది. రాజా రెడ్డి ఉద్యోగం చేసినంతకాలం అందరి వద్ద తలలో నాలుకల పనిచేసేవారని, పదవీవిరమణ తర్వాత ఆయనకు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవితం కొనసాగాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా ఆయన చేసిన సేవ గురించి కొనియాడినారు. ఆనాడు జిబిఆర్ కాలేజ్ కీర్తిశేషులు గొలుగూరి బాపిరాజుకి, తోడుగా ఉన్న తోడుగా ఉన్న వ్యక్తులలో రాజారెడ్డి ఒకరని, కాలేజీ డైరెక్టర్ రత్నారెడ్డి రత్నారెడ్డి రత్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన వీడ్కోలు సభలో జిబిఆర్ విద్యాసంస్థల యాజమాన్యము మరియు సిబ్బంది పి ఆర్ కళాశాల సిబ్బంది వేరువేరు కళాశాల నుండి కూడా ఈ ఫంక్షన్కు హాజరవడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులు హాజరై ఘనంగా సన్మానించడం జరిగింది. తదుపరి జిబిఆర్ విద్యాసంస్థల నుండి బి. రత్నారెడ్డి, జి. జగన్నాథరెడ్డి, డివిఆర్ఏ పాపిరెడ్డి, కే. హరినాధ రెడ్డి, మల్లిడి ఉమా వెంకటరెడ్డి, ఎస్. వి. గంగరాజు, జి. దుర్గాప్రసాద్, పి ఆర్ కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, ఆర్ జె డి ఆఫీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన సన్మానించడం జరిగినది.నల్లమిల్లి వెంకటరెడ్డి నేషనల్ తేతలి ఉపేంద్ర రెడ్డి బసివి రెడ్డి జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి ఆర్ ఎల్ స్వామి డాక్టర్ ఎంపీ అబ్బాయి రెడ్డి స్కూల్స్ డీ న్ జి హరిప్రసాద్ ఇంకా అనేకమంది గ్రామ ప్రముఖులు పాల్గొనారు

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ప్రసాద వితరణ



పిఠాపురం, (మనసులో మాట) జనవరి 4: వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం ఉదయం అర్చకులు విజయ్ జనార్ధన చార్యులు రామ భాస్కరరావులు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ సందర్భంగా పిఠాపురం లో గలపాలు గ్రూప్ ఆలయాలకు మొట్టమొదటి మహిళా ఈవోగా నియమింపబడిన బొడ్డేపల్లి ధనలక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.రామ కృష్ణ కళ్యాణ మండపంలో ప్రసాద వితరణ కళ్యాణమండపంలో శ్రీ రామకృష్ణ వైశ్య భక్త సమాజం పెద్ద బజారు ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో ధనుర్మాస ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం రామకృష్ణ కళ్యాణమండపంలో నిర్వహించారు. గత 50 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా సీతారామ లక్ష్మణస్వామికి వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం సుమారు 6వేలకు మందికి భక్తులకు ధనుర్మాస ప్రసాద వితరణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మిడిశెట్టి దత్తు,అత్తులూరి రాము, కేతవరపు కృష్ణ, చెక్క వీరబాబు, చిత్తలూరు కాలేష్,నేతి ఏసుబాబు, వాగు శ్రీను, బచ్చు నాని,ఇమ్మిడి శెట్టి సాయి, కొత్త మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో టీటీడీ కళ్యాణ మండపాన్ని పునర్నిర్మించండి



**ఏలూరు, జనవరి - 4(మనసులో మాట)..** స్వామి కార్యం, స్వకార్యం రెండింటినీ ఒకేసారి నెరవేర్చుకున్న వారే ఉద్దండులుగా పేరుగాంచుతారు. ఇదే తరహాలో తనలోని ప్రజాహితాకాంక్షను మరోసారి ఆవిష్కృత పరిచారు టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. ఏలూరులో టిటిడి కళ్యాణ మండప పునర్నిర్మాణానికి కీలక బాటలు వేసారాయన. దోసిలిలో అవకాశాలు సంవృద్ధిగా ఉన్నప్పుడే కాదు,,, అవకాశాలకు ఆస్కారం లేని చోట కూడా దృఢ సంకల్పంతో చేసే ప్రయత్నపూర్వక పని విధానం నిబద్ధత కలిగిన వ్యక్తుల్లోనే బహిర్గతమవుతూ ఉంటుంది. అటువంటి కోవకు చెందిన వ్యక్తుల్లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఒకరు. ఆయన ఎక్కడకి వెళ్లినా ప్రజాహితభిలాష మాత్రం తన ఆలోచల్లోనుండి వీడదు అని మరోసారి నిరూపించుకున్నారాయన. ముక్కోటి ఏకాదశి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం నేరుగా మరో ప్రజహితాకాంక్షకు బాటలు వేస్తూ వచ్చారు. ఏలూరులో 1980లో నిర్మించిన టీటీడీ కళ్యాణమండపం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ కళ్యాణమండప పున నిర్మాణానికి చర్యలు చేపట్టడంతో పాటు నిర్మాణానికి అవసరమైన 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చెయ్యాలని టీటీడీ ఈవో సింఘాల్ ను కలసి సిఫార్సు లేఖను అందచేశారు. టీటీడీ చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యాలయంలోనూ ఎమ్మెల్యే చంటి లేఖను అందచేశారు. అనంతరం బిఆర్ నాయుడుతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి,,, కళ్యాణమండపం పునర్నిర్మాణానికి చర్యలు చెప్పట్టాలని కోరారు. అలాగే టిటిడి మెంబర్ జి భాను ప్రకాష్ గారిని కూడా కలవడం జరిగింది ఈ నేపథ్యంలో ఆయనలోని ప్రజానేత మరోసారి ఆవిష్కృతమైన తీరు ఎంతో స్ఫూర్తివంతమనే చెప్పాలి. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాద్, బెల్లపుకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



'మీకోసం' పీజీఆర్ఎస్ వేదికతో పాటు..

## భూమి సమస్యలకు రెవెన్యూ క్లినిక్

**- జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్**

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'మీకోసం' పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంతో పాటు, భూమి సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు జనవరి 5 (సోమవారం) రోజున రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ (పూర్తి అదనపు బాధ్యతలు) వై మేఘా స్వరూప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ క్లినిక్‌ను నేటి (సోమవారం) ఉదయం 9.30 గంటలకు, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో, 'మీకోసం' పీజీఆర్ఎస్ కార్యక్రమంతో పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సోమవారం ఆయా మండలాల్లో నిర్వహించే 'మీకోసం' పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు తహశీల్దార్లు మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులు హాజరుకావాలని సూచించారు. వారి స్థానంలో డిప్యూటీ తహశీల్దార్లు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్‌కు హాజరయ్యే అధికారులు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అవసరమైన రెవెన్యూ రికార్డులతో సిద్ధంగా ఉండాలని సూచించారు. భూమి సంబంధిత సమస్యలు, రికార్డుల సవరణ, మ్యూటేషన్, రీ-సర్వే తదితర అంశాలపై వచ్చిన వినతులను అక్కడికక్కడే పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.క్షేత్ర స్థాయిలో కూడా నేడు జిల్లా కలెక్టరేట్ నుండి డివిజన్, మండల, మున్సిపల్, గ్రామ, వార్డు సచివాలయాల వరకు 'మీ కోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదికను యథావిధిగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో సంబంధిత డిప్యూటీ తహశీల్దార్, రీ-సర్వే డిప్యూటీ తహశీల్దార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను వీవవసెశీయిఎ.ఖజా.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, నమోదు చేసిన అర్జీల స్థితిగతులను తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం పొందవచ్చని తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్రా' యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందించేందుకు 9552300009 వాట్సప్ నెంబర్ ద్వారా అందుబాటులో ఉన్న 'మన మిత్రా' యాప్ ద్వారా 36 ప్రభుత్వ శాఖలకు చెందిన 700కు పైగా పౌర సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఆంధ్రీకుటీరం లో పానుగంటి సాహిత్య సమాలోచన



**కాజులూరు మనసులో మాట జనవరి 4..** కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామంలో శనివారం ఉదయం ఆంధ్రీకుటీరం మధుశ్రీ హాల్ లో పానుగంటి సమాలోచన సభ ఘనం గా జరిగింది.ముఖ్య వక్తలు గా డాక్టర్ పొన్నపల్లి శ్రీరామా రావు నరసాపురం, కాకినాడకు చెందినడాక్టర్ వాడ్రేవు వీర లక్ష్మీ దేవి విలువైన ప్రసంగాలు చేసారు.ఈ సభకు అధ్యక్షులు గా ఆంధ్రీకుటీరం బాధ్యులు మధునాపంతుల సత్యనారాయణ మూర్తి వ్యవహరించారు.పానుగంటి వారి వర్ధంతి ని పురస్కరించుకుని ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డాక్టర్ పొన్నపల్లి మాట్లాడుతూ సాక్షి వ్యాసాలు, రచనలను సూక్ష్మంగా స్పృశిస్తూ సాధికారికంగా ప్రసంగించారు.అనంతరం డాక్టర్ వాడ్రేవు వీర లక్ష్మీ దేవి మాట్లాడుతూ పానుగంటి వారి పేరే ఒక బిరుదు వారికి బిరుదులు వున్నా ఇదొక్కటే చాలు అన్నారు.పానుగంటి కంఠాభరణము ను విపులీకరించారు.ఈ సభలో మరో ప్రత్యేకత ఏమిటంటే పానుగంటి వారి వారి మనుమడు పానుగంటి రామచంద్ర రావు, మునిమనుమరాలు మాట్లాడుతూ ఒక వంద సంవత్సరాల భవిష్యత్తు ను ఆనాడే ఊహించరన్నారు.ఫ్యాషన్ ల పేరుతో ఆనాటి హెయిర్ స్టైల్ వారి వ్యాసాలలో ఉంది.ఇప్పుడు ఆ పద్ధతి నడుస్తోందన్నారు. రామచంద్రపురం కి చెందిన అడ్వకేట్ కాకుళవరపు రామచంద్ర రావు తొలుత స్వాగతం అలికారు. పానుగంటి వారి పదవులు, విద్యార్హతలు వివరించారు.అనంతరం పానుగంటి రామచంద్రరావు దంపతులను, పానుగంటి స్వస్థలం సీతానగరం నుండి వచ్చిన నరేంద్ర అనే యువకుడు పానుగంటి లక్ష్మీ నరసింహారావు సంక్షిప్త జీవిత చరిత్ర ను ఆవిష్కరించి, సభలో పంచారు.

## అప్పుల పై జగన్ ముఠా

# కాకి గోల ఎందుకు...?

**- ముఖ్య మంత్రి చంద్రబాబు అంతరిక్షంలో ఉన్న రాష్ట్రం కోసమే తపన...**

**- 7 లక్షల కోట్ల అప్పులపై గత వైసీపీ ప్రభుత్వం బహిర్గతం చేయాలి...?**

**- కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్**



**కాకినాడ (మనసులో మాట) జనవరి 4..** ముఖ్య మంత్రి చంద్రబాబు అంతరిక్షంలో ఉన్నా సరే రాష్ట్ర ప్రజల యోగ క్షేమాల కోసమే నిరంతరం ఆలోచన చేస్తారని గత వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పుల నుండి రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలనే ఆయనకు ఆలోచన ఉంటుందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. కాకినాడ నగరంలోని శశికాంత్ నగర్లో నవీన్ అతిథి గృహంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఇటీవల మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారని ఆ విమర్శల్లో భాగంగా గత 18 నెలల ప్రభుత్వ పరిపాలనలో రెండు లక్షల 35 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేసిందని ఆరోపించారన్నారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ రాష్ట్రాన్ని విడిచి విదేశాలకు పారిపోయారని తప్పుడు ఆరోపణలు చేస్తూ తమ ఉనికిని కాపాడు కోవడానికి చేస్తున్న ఆరోపణల పై విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాం లో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని, వాటిని ఏ అభివృద్ధి కోసం ఖర్చు చేశారో వివరించాల్సిన బాధ్యత మాజీ మంత్రిగా కన్నబాబుపై ఉందన్నారు. అన్ని లక్షల కోట్ల రూపాయలు రుణాలు తెచ్చిన రాష్ట్రం ఒక శాతం కూడా అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. పోలవరం కానీ, రాష్ట్ర రాజధాని అమరావతి కానీ ఒక శాతం అభివృద్ధి చెందలేదని ఈ సందర్భంగా ఆయన కన్నబాబుని ప్రశ్నించారు. ఇటువంటి తప్పుడు ఆరోపణల కారణంగానే 151 సీట్లు నుండి11 సీట్లకు పడిపోయినా ఆ వైసీపీలో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. ఆ గెలిచిన 11 మందిలో ఒక్కరు కూడా ఇప్పటివరకు అసెంబ్లీకి హాజరు కాకపోవడం దురదృష్టకరమని ఆవేదన చెందారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టడం ఒక అదృష్టంగా భావించాలని, అటువంటిది అసెంబ్లీకి హాజరు కాకుండా బయట నుండి తప్పుడు ఆరోపణలు చేయడమే కర్తవ్యంగా వారి వ్యవహార శైలి ఉందన్నారు. జగనన్న కాలనీల పేరుతో లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేశారని, ఆ స్థలాల మేరక పేరుతో ఉపాధి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సెంటు పట్టా పేరుతో 7వేల కోట్లు తినేసారని అలాగే మద్యం తాకట్టు పెట్టి మూడు వేల కోట్లు అప్పుచేసి వాటిని కూడా కూడా తినేసారని జ్యోతుల నవీన్ కుమార్ ఆరోపించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ గత 11 సంవత్సరాలుగా బెయిలుపై తిరుగుతూ అబద్దాలనే ఆయుధంగా వాడుకుంటున్నారని, వాటి పర్యవసానం గత ఎన్నికలలో ప్రజలు గుణపాఠం నేర్పినప్పటికీ బుద్ధి రాలేదని హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసి అప్పుల కుప్పగా మారిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధితో వికాసానికి దోహదం చేస్తుందని రాజశేఖర్ అన్నారు.ఈ సమావేశంలో టీడీపీ నేతలు తూము కుమార్, కలిదిండి సుబ్బరాజు, కోర్పు సాయి తేజ, తిరగటి పండు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ సార్ ప్రైం పాఠశాల నందు ప్రిన్సిపాల్ దందా..

**ప్రిన్సిపాల్ విద్యార్థులు తల్లిదండ్రులు ఇచ్చిన 14 లక్షల రూపాయలు ఫీజులు స్వాహా**






**కాకినాడ( మనసులో మాట )జనవరి 4..** కాకినాడ రూరల్ ఉన్నా ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ చందా వెంకట నారాయణ ఫీజుల దోపిడి చేశారు అని విద్యార్థులు తల్లిదండ్రు ఆరోపించారు.బ్రాంచ్ పెట్టిన దగ్గర నుండి పనిచేస్తున్న ఈ ప్రిన్సిపాల్సుమారు 14 లక్షలు స్వాహా చేశారని ఫీజుల విషయంలో జరిగిన అన్యాయం పై తల్లితండ్రులు స్కూలు వద్ద ధర్నాచేశారు. ఎస్ ఆర్ స్కూ ల్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసారు. విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించిన ఫీజులు రసీదులు ఇవ్వకపోవడం అలాగే ఫోన్ ఫెలు చేయించుకొని యాజమాన్యానికి అకౌంట్లో చూపించక పోవడం తో తల్లీ తండ్రులు స్కూలు ఎదుట బైఠాయించారు .తమ పిల్లల భవిష్యత్తుపై ప్రైవేట్ స్కూళ్ల లో జరుగుతున్న నిర్లక్ష్య ధోరణి పై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి యాజమాన్యాలకి సూచనలు ఇస్తూ తల్లితండ్రులకు భరోసేవ్వాలని వారు కోరుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-పూజారులకు, ఇమామ్ లకు, పాస్టర్లకు ఇస్తున్నట్లే జర్నలిస్టులకు గౌరవ వేతనం ఇవ్వాలి**

**-జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి-జేడీఆర్ఎఫ్ జోనల్ కార్యాలయం ప్రారంభోత్సవ సభలో వక్తలు పిలుపు**




రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జేడీఆర్ఎఫ్ ( జర్నలిస్ట్ డెమొక్రటిక్ రైట్స్ ఫారం ) అధ్యక్షుడు పూల తోట కృష్ణ, ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్ డిమాండు చేశారు. ఆదివారం రాజమహేంద్రవరం రూరల్ బుర్రిలంక గ్రామంలోని గోకుల్ నర్సరీ ప్రాంగణంలో జేడీఆర్ఎఫ్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ముందుగా బుర్లంక గ్రామంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జోనల్ కార్యాలయానికి చేరుకుని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేడీఆర్ఎఫ్ అధ్యక్షుడు పూల తోట కృష్ణ, ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ కేత శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా జేడీఆర్ఎఫ్ కార్యదర్శి బేతాళం సుదర్శనం, జేడీఎఫ్ ఉపాధ్యక్షుడు జనపిరెడ్డి సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపిశెట్టి రామచంద్రుడు, జోనల్ ఉపాధ్యక్షుడు దండుబోయిన వీర వెంకట సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్లు మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు అంటూ వ్యత్యాసం చూపడం తగదని అన్నారు. కార్పొరేట్ శక్తులు జర్నలిస్టులను బలి పశువులుగా చేస్తోందని విమర్శించారు. భారత రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్టులకు జీతాలు లేవని, మిగిలిన మూడు రంగాలకు జీత భత్యాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఆర్థిక ఇబ్బందులు తొలగించే చర్యలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్ లకు, పూజారులకు, పాస్టర్లకు ఇస్తున్నట్లే అర్హులైన జర్నలిస్టులకు రూ.18 వేలు గౌరవ వేతం ఇవ్వాలని డిమాండు చేశారు. చిన్న పత్రికల మనుగడ కోసం సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టి, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. మీడియా సభ్యుల, భద్రత సంక్షేమమే ముఖ్యంగా జేడీఆర్ఎఫ్ ఏర్పడిందని అన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా జేడీఆర్ఎఫ్ ముందుండి ఆదుకుంటుందని వివరించారు. ఈ సందర్భంగా సభలో కొన్ని తీర్మానాలను ఆమోదించారు. వాటిలో అర్హత గల విలేకరులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని, జర్నలిస్టు, వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రతకు రూ.10 లక్షలకు తక్కువ కాని విధంగా కార్పొరేట్ వైద్య సేవలకై ఉచిత హెల్త్ కార్డులు జారీ చేయాలని, విలేకరులు వారి కుటుంబ భద్రతకై ప్రత్యేక భద్రత చట్టాలు రూపొందించి అమలుపరచాలని కోరారు. విలేకరుల భద్రతకై వారి సంక్షేమం కొరకు జర్నలిస్ట్ కార్పొరేషన్ ను రూ.100 కోట్ల తో ఏర్పాటు చేయాలని, తగు విఖితపూర్వక, శాస్త్రీయపరమైన ఆధారాలతోనే విలేకరులపై చట్టపరమైన విచారణకు ఆదేశించాలని, విలేకరులపై తప్పుడు ఆరోపణలతో అక్రమ కేసులు బనాయించే అధికారులపై కాలయాపన లేని చర్యలు చేపట్టాలని కోరారు. మూడేళ్లు అనుభవం గల విలేకరులను ప్రభుత్వం గుర్తించి రూ. 5 వేలకు తక్కువ కాని విధంగా స్టైఫండ్ చెల్లించాలని, ఐదేళ్ల అనుభవం గల విలేకరులకు ఉచితంగా గృహాలు మంజూరు చేయాలని, విలేకరుల పిల్లల చదువుల కోసం కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా ప్రత్యేక జీవో విడుదల చేయాలని తీర్మానించారు. విలేకరుల కార్పొరేషన్ ద్వారా న్యూస్ ప్రింట్ ను ఉచిత సరఫరాతో పాటు ఉచిత విద్యుత్తును అమలు చేయాలని, మహిళా విలేకరుల సంక్షేమం కోసం 100 కోట్లతో విలేకరుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, వార్తా సేకరణలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు భద్రతతో గల ప్రత్యేక సౌకర్యాలు అమలు చేసే విధంగా ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలని కోరారు. ఉచితంగా టోల్ ప్లాజా రుసుం సౌకర్యం కల్పించాలని, చిన్న పత్రికల యాజమాన్యం పైన, విలేకరుల పైన అధికార పక్షాలు ఇతర రాజకీయ పక్షాలు దాడులు, దౌర్జన్యాలపై ప్రత్యేక రక్షణ కల్పించాలని, విలేకరుల నిబద్ధతగల వృత్తి సేవలపై ప్రభుత్వం నుండి ప్రత్యేక గుర్తింపు తో పాటుగా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇన్వెస్టిగేటెడ్ జర్నలిస్టు సేవలను ప్రభుత్వం ప్రోత్సాహంతో వారి సేవలను వినియోగించుకోవాలని, పత్రిక యాజమాన్యం కోరిన వెంటనే కాలయాపన లేని విధంగా వీవీపీల ఆపాయింట్మెంట్ కేటాయించాలని, విలేకరుల కోసం ప్రతి జిల్లాకు ఒక డిపార్ట్మెంటల్ స్టోర్ ను ఏర్పాటు చేయాలని, అర్హత గల విలేకరులకు లక్ష రూపాయలకు తక్కువ కాకుండా ఏ విధమైన గ్యారంటీ లేని రుణం 25 పైసల వడ్డీకే అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జేడీఆర్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మారంపూడి సోమరాజు, ఉపాధ్యక్షుడు గొర్రెల రాజు, యార్లగడ్డ నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుడెల్లి రత్న కిషోర్, ప్రచార కార్యదర్శి గిరీష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సనమండ్ర లాజర్, సిర్రా చిట్టిబాబు, మీడియా కోఆర్డినేటర్ ఎంవీఎస్ రమేష్, ట్రెజరర్ పిచ్చుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## హిందువుల ఐక్యతకు సమ్మేళనాలు దోహదం

**కాజులూరు మనసులో మాట జనవరి 4..** హిందూ సమాజంలో ఐక్యత, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక చైతన్యం పెంపొందించడంలో హిందూ సమ్మేళనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయనీ పేరవరం సద్గురు గీతాశ్రమం స్వామీజీ శ్రీ సత్య నంద గిరి స్వామీజీ అన్నారు. ఆదివారం మండలంలోని కొయ్యేరు రామాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సత్యానందగిరి స్వామీజీ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆహుతులను ఉద్దేశించి స్వామీజీ మాట్లాడుతూ కుయ్యేరు గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఇందుకు స్పష్టమైన ఉదాహరణగా నిలిచిందన్నారు. ఈ సమ్మేళనంలో పేరవరం సద్గురు గీత ఆశ్రమానికి చెందిన శ్రీ సత్యానందగిరి స్వామీజీ పాల్గొని హిందూ సమ్మేళన అంశాలను వివరించడం జరిగింది.స్వామీజీ తన ప్రసంగంలో సంఘ స్థాపన వ్యక్తి నిర్మాణం చేసే కార్య పద్ధతి సంపూర్ణ కార్య విస్తరణ సేవా కార్యం గ్రామ వికాసం సామాజిక సమరసత పర్యావరణ పరిరక్షణ కుటుంబ ప్రబోధయం స్వదేశీ వస్తువులు వినియోగం తదితర అంశాలపై విపులంగా వివరించారు. హిందూ ధర్మం విశాలత, సహనశీలత, సమైక్యతను వివరించారు. హిందువులంతా కుల, వర్గ భేదాలు విడిచిపెట్టి ఐక్యంగా నిలబడినప్పుడే సమాజం బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని స్పష్టంచేశారు.ఈ సమ్మేళనం రాష్ట్రీయ సేవా సంఘ్ 100 సంవత్సరాల వేడుకల సందర్భంగా నిర్వహించబడటం మరో ముఖ్యమైన అంశం. శతాబ్ద కాలంగా దేశసేవ, సమాజసేవ, సాంస్కృతిక జాగృతిలో ఆ సంస్థ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా లలితా పారాయణం నిర్వహించడం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.అంతేకాక కోలాటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. సంప్రదాయ నృత్యాలు, గీతాలు, నాటికలు హిందూ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పాయి. పిల్లలు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో హిందువులు తరలివచ్చారు. వారి ఉత్సాహం, భాగస్వామ్యం హిందూ సమాజంలో ఉన్న ఐక్యతాభావాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది. ఇలాంటి సమ్మేళనాలు తరచుగా నిర్వహించడం ద్వారా సమాజంలో సాంస్కృతిక అవగాహన, ధార్మిక చైతన్యం మరింత బలపడుతుందన్నారు. హిందూ సమ్మేళనం హిందువుల ఐక్యతకు, సంస్కృతి పరిరక్షణకు ఒక మార్గదర్శకంగా నిలిచింది. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ప్రతి హిందువు ఆకాంక్షించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కుయ్యేరు ఉపమండలి శంకర్ నారాయణ సహకార సంఘం అధ్యక్షుడు యాళ్ల తన్ని బాబు హిందూ సమ్మేళన కార్యక్రమం అధ్యక్షుడు చోడిశెట్టి సత్తిరాజు ఉప్పుమిల్లి ఎంపీటీసీ సభ్యుడు కోప్పిశెట్టి కృష్ణమూర్తి మదన గోపాల స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీనివాసరావు చోడిశెట్టి వీరభద్రరావు దేవు పట్టాభి రొక్కాల సత్తిబాబు సంపర వెంకటకృష్ణచార్యులు కోల వీరభద్ర స్వామి పినిపే సతీష్ చంద్ర చిలకమర్తి పవన్ కాజులూరు శ్రీనివాసరెడ్డి దూడల శేఖర్ భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ కు శుభాకాంక్షల వెల్లువ



జగ్గంపేట (మనసులోమాట) జనవరి 4 నూతన సంవత్సర వేడుకలకు ఎమ్మెల్యే నెహ్రూ తిరుమలలో ఉన్న కారణంగా నియోజకవర్గానికి విచ్చేసిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు తరలి వచ్చారు.జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ(నగరం బుజ్జి) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభ తెలియజేశారు, అలాగే జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథరావు, శివ నాగబాబు, సతీష్ ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ నా పితృ సమానులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండి తిరుమలలో సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడంలో సఫలీకృతులైన నేపథ్యంలో ఆయన ఆదివారం స్వగ్రామం చేరుకున్న సందర్భంగా వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు తీసుకున్నామని ఆయన ఆ భగవంతుని ఆశీస్సులతో నిత్యం ఆయురారోగ్యాలతో ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నామని నాగేశ్వరరావు అన్నారు.

# తరగతి గదిలోనే దేశ నిర్మాణం



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 4:** తరగతి గదిలోనే దేశ నిర్మాణం ఆధారపడి ఉంటుందని, మంచి ఉపాధ్యాయులే మంచి పౌరులను తీర్చిదిద్దగలరని, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పేర్కొన్నారు. ముమ్మిడివరం మండలం అనాతవరం పంచాయతీ మహిపాల చెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పత్సమట్ల వెంకటేశ్వరరాజు సన్మాన సభ మహిపాల చెరువులోని ఒక ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సభలోఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు ముఖ్యఅతిథులుగా మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే సుశిక్షితులైన మానవ వనరుల అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరాజును ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వరరాజు అందించిన సేవలను ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సత్కరించారు. జడ్పిటిసి కుడిపూడి శంకర్రావు, డైరెక్టర్ చెల్లి అశోక్, విద్యా కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సైనికుడికి ఘన సన్మానం

**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 4:** భారత సైన్యంలో సుదీర్ఘ కాలం సేవలందించి, మాతృభూమి రక్షణలో కీలక పాత్ర పోషించిన తంగెళ్ళ చిన్నప్పన్నకు చిన్న జగ్గంపేట గ్రామస్తులు ఘనంగా సన్మానం ఆదివారం చేశారు. సుమారు 20 సంవత్సరాల పాటు దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించి, ఇటీవల పదవీ విరమణ పొంది స్వగ్రామానికి చేరుకున్న చిన్నప్పన్నకు గ్రామ యువత, పెద్దలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సగర వెల్ఫేర్,డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలి అప్పారావు పిఠాపురం బీసీ హాస్టల్ మాజీ వార్డెన్ కొండలరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ, చిన్నప్పన్న దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని, ఆయన క్రమశిక్షణ, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం చిన్నప్పన్నను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఇదే వేదికపై బీసీ హాస్టల్ పూర్వ విద్యార్థులు తమ మాజీ వార్డెన్ కొండలరావు కూడా గౌరవపూర్వకంగా సన్మానించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సగర ఉద్యోగ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై జవాన్ నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు. ఈ వేడుక గ్రామంలో దేశభక్తి విలువలను మరింత పెంపొందించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో మూడో రోజు బ్రహ్మశ్రీ శ్రీనివాస శర్మ ప్రవచనం



**అనపర్తి మనసులో మాట జనవరి 4:** శ్రీ శారద సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు, స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో మూడవ రోజు ఆదివారం కార్యక్రమంగా, ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఆర్ష విద్యా తపస్వి బిరుదాంకితులు బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ ద్వారా, ఆది శంకరులు శ్రీ శృంగేరి శారదాపీఠ వైభవం అనే అంశం మీద అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది, ఈ కార్యక్రమం ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ తేతలి సత్యనారాయణ రెడ్డి సౌజన్యంతో, నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా, డాక్టర్ తేతలి వెంకట రామిరెడ్డి, అతిథిగా పడాల మేఘసుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తమలంపూడి చినఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, సభ్యులు తాడి శ్రీనివాస రెడ్డి, తమలంపూడి వీర రాఘవరెడ్డి, చీకట్ల కృష్ణమూర్తి తో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జూద క్రీడలు వద్దు.. వ్యాయామ క్రీడలు ముద్దు..



పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 4: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పిఠాపురం యువత ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఆర్బీహెచ్ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రీడా పోటీలకు పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి శ్రీనివాసు ముఖ్య అతిథిగా హాజరై, బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. "జూద క్రీడలు వద్దు - సంప్రదాయక ఆటలు ముద్దు" అనే నినాదంతో పిఠాపురం యువత ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వేళ యువత కోడిపందాలు, పేకాట వంటి చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, చైతన్యంతో క్రీడల వైపు అడుగులు వేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని అలవర్చుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన సూచించారు. అనంతరం సీఐ సహా పోలీస్ సిబ్బంది మైదానంలో యువతతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మణికుమార్, పట్టణ అదనపు ఎస్ఐ లోకేష్ , స్థానిక యువత, క్రీడాకారులు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




### పట్టించుకోని పోలీసు వ్యవస్థ..
### మత్తు పదార్థాలు అమ్మే వారిపైన సేవించే వారి పై కఠిన చర్యలు తీసుకోండి...
### కాకినాడ పట్టణవాసుల విజ్ఞప్తి..

**కాకినాడ (మనసులో మాట) జనవరి 4..** కాకినాడ పట్టణంలో రాత్రివేళ బయట తిరగాలంటేనే దారుణంగా ఉంది. శుక్రవారం రాత్రి ఒక వీధిలో ఇంటిపై రాళ్లు వేయడం జరిగింది. శనివారం రాత్రి శ్యామ్ ఇన్స్టిట్యూట్ వద్ద విద్యార్థులను వద్దు బానిసలు కాకినాడ పట్టణానికి తయారయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రైతు మార్కెట్ దగ్గర కూడా మత్తు బాబులు విరంగ వేసినా పట్టించుకునే నాథుడు లేడని ప్రజలు భయభ్రాంతులు చెందుతున్నారు. అలాగే స్థానిక రైల్వే పట్టాలు దాటి చిన్న మార్కెట్ కి వెళ్లే దారిలో ఏకంగా ప్రజలను ఇబ్బందులు పెడుతూ దొంగతనాలు చేస్తున్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ వ్యాప్తంగా ఆగతాయిలో పాటు కొంతమంది వ్యక్తులు గంజాయి తాగిన మత్తులో ప్రజలను భయభ్రాంతు గురి చేస్తున్నారు. సాక్షాత్తు జిల్లా ఉన్నతాధికారులు పోలీస్ ఉన్నతాధికారులు పెట్రోల్ చేస్తున్న పోలీసులు ఎంతమంది ఉన్నా మత్తు గ్యాంగ్ చేస్తున్న ఆపే నాథుడే లేడా అని ప్రజలు నిందిస్తున్నారు. కాకినాడ పట్టణం ప్రశాంతతకు మారుపేరు అలాంటిది ఇటీవల కాలంలో ఈ పట్టణంలో గంజాయ్ మత్తులో యువత ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. రాత్రి అయితే చాలు మారుమూల ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు, సేవించడాలు ఎక్కువగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాక మత్తుబందుతోపాటు నాటు సారా గుట్కాల పేరుతో గంజాయి కూడా చాప కింద నీళ్ల జిల్లా అంతా జరుగుతున్న పోలీస్ మాత్రం చూసి చూడనట్టు వివరించడం అడపాదడపా అక్కడక్కడ దాడులు చేయడంతో చేతులు దుబ్బు ఉంటుంది. రాత్రి 10 దాటిన తర్వాత మారుమూల స్లమ్ ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తులు సంచారం ఎక్కువగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. పట్టణములో అక్కడక్కడ చోరీలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పోలీసులు వెల్లడిస్తున్నట్టు డోనులే గాని ఉంటే వాటి సహాయంతో నిరంతరం పోలీసు వ్యవస్థ కనుసన్నల్లో వ్యవహరిస్తే ఇటువంటి సంఘటనలు జరగండి అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేద్దాం అంటే దొంగలు పద్ద ఆరు నెలలకు వచ్చినట్లు వారి తీరు కనబడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ రైతు బజార్ దగ్గర ఉన్న ఫ్లేవర్ బ్రిడ్జి దగ్గర రేచర్ల పేట వెళ్లే దారి రైలు పట్టాలు దాటి చిన్న మార్కెట్ కి వెళ్లే దారి లాలో దొంగలు ప్రతినిత్యం తిరుగుతూ అవకాశం చూసి దొంగతనాలు చేస్తున్నారు. అసలు కాకినాడ పట్టణంలో పోలీసు వ్యవస్థ ఉందా ఉంటే ఇన్ని సంగతులు ఎందుకు జరుగుతాయి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీసు ఉన్నదా అధికారులు వెంటనే స్పందించి ప్రజల్లో నెలకొన్న భయాందోళన తొలగించే ప్రయత్నంలో ఉండాలని ఆకాంక్షిస్తున్నారు. ముఖ్యంగా గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేసి అమ్ముతున్న వారిపై సేవిస్తున్న వారి పై కూడ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## జాతీయ రహదారి మాసోత్సవాలు

- 2026కు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల
-మోరంపూడి ఫ్లై ఓవర్ వద్ద హెల్మెట్, సీటు బెల్ట్ ధారణపై అవగాహనా కార్యక్రమం
-రోడ్డు ప్రమాదాలు దేశ జీడీపీపై 3 శాతం ప్రభావం
-హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేస్తున్న వారికి పూలు ఇచ్చి హెల్మెట్ ధరించాలని అవగాహనా కల్పించడం
-హెల్మెట్ ధరించిన వారికి అభినందన తెలియజేస్తూ పూలు ఇవ్వడం జరిగింది
-మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సీహెచ్ సంపత్ కుమార్



రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4:జాతీయ రహదారి మాసోత్సవాలు2026ను అనుసరించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సీహెచ్ సంపత్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక మోరంపూడి ఫ్లై ఓవర్ వద్ద జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో పోలీసు శాఖ సిబ్బంది, ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులతో, స్వచ్ఛంద సంస్థలతో కలసి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, కారు నడిపే వారికి సీట్ బెల్ట్ ధారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ రహదారి మాసోత్సవాల సందర్భంగా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రోగ్రామ్స్ రూపొందించినట్లు తెలిపారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, భద్రతా నియమాలు పాటించేలా చేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీపై సుమారు 3 శాతం వరకు ప్రభావం పడుతోందని తెలిపారు. అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం ఇకపై ప్రతి ఏడాది నెల రోజుల పాటు జాతీయ రహదారి మాసోత్సవాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దిశా నిర్దేశం చెయ్యడం జరిగిందని తెలిపారు. రవాణా శాఖ, పోలీసు శాఖ, ఆదిత్య కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ, నాలుగు చక్రాలు వాహనాలు నడిపే వారికి సీట్ బెల్ట్ ధారణ అవసరాన్ని తెలియజేసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మోటార్ సైకిల్ నడిపే వారు హెల్మెట్ ధరించకుంటే రూ.1000లు, కారు నడిపే వారు సీటు బెల్ట్ ధరించకుంటే రూ.1500లు అపరాధ రుసుము విధించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రమాదం జరిగే తీరును విద్యార్థులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు జీ ప్రణీత్ కుమార్, ఉమా మహేశ్వరరావు, కే చైతన్య సుమ, ఆదిత్య కాలేజీ డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ సీహెచ్ ఫణి కుమార్, ఎం చంద్రశేఖర్, కేవీ శ్రీరామ్, ఎఫ్ఎస్-ఎస్ సభ్యుడు కే సుధాకర్ పట్నాయక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు బీ రామకృష్ణ, బీ విమల, ప్రోగ్రామ్ ఆఫీసర్ బీ కిరణ్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, ఆదిత్య కాలేజీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

### పక్షుల గణనతో పర్యావరణ పరిస్థితుల అంచనా నేడు ప్రత్యేక బృందాలతో

## అభయారణ్యంలో నీటి పక్షుల లెక్కింపు




**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 04:** పర్యావరణంలో నెలకొన్న పరిస్థితులను అంచనా వేసేందుకు పక్షుల గణన ఎంతగానో దోహదపడుతుందని, అందువల్లే ప్రభుత్వం ప్రతీయేటా ఈ కార్యక్రమం చేపడుతుందని జిల్లా అటవీశాఖ అధికారి ఎన్ రామచంద్రరావు తెలిపారు. ఆదివారం కోరంగి బయోడైవర్సిటీ సెంటర్లో ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఏసియన్ వాటర్ బర్డ్ సెన్సస్ 2026 వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. మడ అటవీ ప్రాంతంలో సంచరించే వివిధ రకాల పక్షులు, దూర ప్రాంతాలనుంచి వలస వచ్చే పక్షులను లెక్కించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. దీనికి సంబంధించి తమ సిబ్బందితోపాటు ఒక వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్, ఒక సైంటిస్ట్, ఒక స్టూడెంట్తో కలిపి నలుగురు సభ్యులతో కూడిన 12 బృందాలను సిద్ధం చేసామన్నారు. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ప్రత్యేక కెమెరాలతో అభయారణ్యంలో గుర్తించిన 12 ప్రాంతాల్లో పక్షుల గణన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీఎన్హెచ్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ డా.పి.సత్య శెల్వం తదితరులు పక్షులను ఎలా గుర్తించాలి. గణన ఎలా చేపట్టాలి అన్న అంశాలను ఆయా బృంద సభ్యులకు వివరించారు. అదేవిధంగా పక్షుల గణన ప్రాముఖ్యతను ఐబీసీఎన్ స్టేట్ కోఆర్డినేటర్ మృత్యుంజయరావు తెలియజేసారు. ప్రపంచ వ్యాప్తంగా పక్షుల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో 1967 నుంచి పక్షుల గణన ప్రారంభమైందని, అయితే ఆసియా ఖండంలో మాత్రం 1987 నుంచి 27 దేశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోరింగా అభాయరణ్యంలో గత 11 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఫారెస్ట్ రేంజర్ జి.ఈశ్వరరావు, ఎఫ్ఎస్ఓలు, అటవీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## 3వ ప్రపంచ తెలుగు మహా సభలు

### గోడ పత్రికను ఆవిష్కరించిన - ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణం రాజు

అమలాపురం (మనసులో మాట) జనవరి 4అమలాపురంలో ఆదివారం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణం రాజు చేతుల మీదగా 3 వ ప్రపంచ తెలుగు మహా సభల గోడ పత్రికను ఆవిష్కరించారు. కిమ్స్ వైద్యకళాశాల, కిమ్స్ హాస్పిటల్స్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28, మార్చి 1వతేదీ తేదీలలో ప్రపంచ తెలుగు మహాసభలు అమలాపురం లోని కిమ్స్ వైద్య కళాశాల వేదికగా నిర్వహిస్తున్నట్లు కిమ్స్ విద్యా సంస్థల అధినేత కె.వి.వి సత్యనారాయణ రాజు ( చైతన్య రాజు )కిమ్స్ ఎం.డి. రవి కిరణ్ వర్మ తెలిపారు. ఈ సమావేశంలో అనేక మంది ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, తెలుగు పండితులు, పాత్రికేయులు, తెలుగు భాషాభిమానుల సమక్షంలో అమలాపురం ఎం.ఎల్.ఏ. అయితాబత్తుల ఆనందరావు , ముమ్మిడివరం ఎం.ఎల్.ఏ. దాట్ల బుచ్చిబాబు మెట్ల రమణ బాబు , అల్లాడ సోంబాబులు పాల్గొంటారన్నారు. గత రెండు ప్రపంచ తెలుగు మహా సభలను రాజమహేంద్రవరం లో ఘనంగా నిర్వహించామని, వాటికి తెలుగు ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన, ఆదరణలతో చాలా సంతోషం కలిగిందని, ఈ 3 వ ప్రపంచ తెలుగు మహా సభలను కూడా మరింత ఘనంగా అమలాపురం కిమ్స్ ప్రాంగణంలో, అనేక మంది పండితుల, ప్రజా ప్రతినిధుల, పుర ప్రముఖుల, భాషాభిమానుల సహాయ సహకారాలతో నిర్వహిస్తామని చైతన్య రాజు తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు

### - గొల్లపాలెం ఎస్సై పవన్ కుమార్



కాజులూరు మనసులో మాట జనవరి 4 మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పుమిల్లి శివారు గొప్పిరేవు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ వాహనదారులను మద్యం సేవించిన యువతను ఉద్దేశించి మాట్లాడుతూమద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం వ్యక్తిగత తప్పిదం మాత్రమే కాదనీ సమాజ భద్రతకు తీవ్రమైన ముప్పనీ మద్యం ప్రభావంలో ఉన్న వ్యక్తి తన వాహనంపై నియంత్రణ కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంటుందనీ దీని వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి, అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయనీ అందుకే ప్రభుత్వం మద్యం సేవించి వాహనం నడపడాన్ని తీవ్రమైన నేరంగా పరిగణించి కఠినమైన చట్టపరమైన చర్యలను అమలు చేస్తోందన్నారు. మోటార్ వాహనాల చట్టం1988 ప్రకారం, మద్యం సేవించి వాహనం నడిపినట్లు నిరూపితమైతే మొదటిసారి పట్టుబడిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.10,000 వరకు జరిమానా లేదా రెండింటినీ విధించవచ్చు. అదే నేరం మళ్లీ చేస్తే రెండేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.15,000 వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేకాకుండా, డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేయడం లేదా కొంతకాలం పాటు నిలిపివేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కేవలం చట్టపరమైన శిక్షలే కాకుండా, కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందనీ ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయనీ. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు జరిగితే, అది కుటుంబాలపై తీవ్ర మానసిక, ఆర్థిక ప్రభావం చూపుతుందన్నారు. అందువల్ల ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించాలనీ మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలన్నారు .రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతనీ చట్టాలను పాటిస్తూ, ఇతరుల ప్రాణాలను కాపాడటం మన కర్తవ్యం అని తెలిపారు. మద్యం సేవించిన వారి నుండి వాహన రికార్డులు లేని వారి నుండి జరిమానా విధించారు. సిబ్బంది శేఖర్, శివ ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బోధ నేతర పనులు రద్దు చేయాలి




**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 4:** పిఠాపురం, (మనసులో మాట) జనవరి 4:ఉపాధ్యాయులపై ఉన్న బోధనేతర పనుల ఒత్తిడిని తక్షణమే రద్దు చేసి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తగిన సమయం కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఆదివారం ఉదయం పిఠాపురం సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ఏపిటియఫ్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ఎన్నికల నిర్వాహకుడిగా హాజరైన రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బోధనకే పరిమితమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే పి.ఆర్.సి కమిషన్‌ను నియమించాలని, ఐ.ఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై బోధనేతర పనుల వత్తిడిని తక్షణమే నిలిపివేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డి.ఏ లను వెంటనే విడుదల చేయాలన్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. టెట్ నిబంధన నుండి 2010 పూర్వపు డిఎస్సీ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. జిల్లా నూతన కమిటీ ఎన్నికఈ సందర్భంగా ఏపిటియఫ్ కాకినాడ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు: డి.ఎ. రాజశేఖర్ప్రధాన కార్యదర్శి: కె.ఎస్. సుబ్రహ్మణ్యంఉపాధ్యక్షులు: ఎం.వి.వి. సురేష్, బి. సురేష్, బి. సత్యప్రసాద్కార్యదర్శులు: గొర్స దుర్గాప్రసాద్, ఎం. రాగలక్ష్మి, వి. శ్రీరామమూర్తి, ఎన్. శ్రీనివాస్నవ ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాలేపల్లి మురళీధర్

### - నాలుగవ సారి అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానం

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4: ప్రస్తుతం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న సీనియర్ నాయకుడు బాలేపల్లి మురళీధర్ ను మరోసారి కొనసాగించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నాలుగవసారి ఆయనను సిటీ అధ్యక్షుడిగా నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సుమారు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపును శిరసా వహిస్తూ కాంగ్రెస్ ను ముందుకు తీసుకు వెళ్లేందుకు బాలేపల్లి మురళీధర్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆయన గతంలో రెండుసార్లు పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు నిర్వర్తించారు.కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో ఉత్సాహంగా పాల్గొనడం, రాహుల్ ఆశీస్సులు దక్కడం కూడా ఆయన నియామకానికి మరొక కారణంగా కనిపిస్తోంది. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మరోసారి సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాలేపల్లినే నియమించేందుకు నిర్ణయం తీసుకుంది. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఆయన పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహిస్తూ ఎప్పటి కప్పుడు పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సిటీ కాంగ్రెస్ సారథ్య బాధ్యతలు మరోసారి బాలేపల్లి మురళీధర్ కు అప్పగించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు ముందుకు సాగుతానని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట పట్టడానికి కాంగ్రెస్ ను సమాయత్తం చేస్తానని బాలేపల్లి వెల్లడించారు. తనపై నమ్మకంతో మరోసారి సిటీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూ రికార్డులు మార్పు చేసేందుకు వీలు లేకుండా ఆధునిక పరిజ్ఞానంతో డిజిటలైజేషన్

### మర్రిబంధంలో రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



నూజివీడు/ ఏలూరు, జనవరి, 4 (మనసులో మాట) భూ రికార్డులను ఎవరూ మార్పు చేసేందుకు వీలులేకుండా ఆధునిక పరిజ్ఞానంతో డిజిటలైజేషన్ చేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో మీ భూమి.. మీ హక్కు కార్యక్రమంలో రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు మంత్రి పార్థసారధి అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి హక్కులను గౌరవిస్తూ వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించే పాలనను ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. పేదవారు రూపాయి, రూపాయి దాచుకుని కొనుకున్న భూములపై వారికి హక్కులు లేకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చిందని, గత ప్రభుత్వం రాజకీయ కక్షలతో రెవిన్యూ రికార్డులలో భూముల వివరాలను తమ రాజకీయ అనుయాయులకు అనుకూలంగా మార్పులు చేసిందని, దీని కారణంగా జిరాయితీ భూములను సైతం 22ఎ వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేరి, ఎంతో మంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ల్యాండ్ టైటలింగ్ ఆక్ట్ ద్వారా భూములపై భూమీ యజమానికి హక్కు ఉన్నాది, లేనిదీ తెలియకుండా చేశారన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలపై ఉండాల్సింది రాజముద్ర అని, ఎవరో వ్యక్తి ఫోటో కాదన్నారు. ప్రజల హక్కులను కాపాడేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తమ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవిన్యూ, భూ సమస్యలను నిర్దిష్టమైన సమయంలోగా పరిష్కరించాలని మంత్రులను అధికారులను ఆదేశించారన్నారు. ఇటీవల 22ఎ భూ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకుని వివాదాస్పదం కానీ భూములను 22ఎ నుండి తొలగించారన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేసే పథకాలపై ప్రజల అభిప్రాయాలను తీసుకుని మరింత పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా అమలు చేస్తున్నదన్నారు.

# అభాగ్యులకు అమ్మ ఒడి 'స్వర్ణాంధ్ర'

- ఈ నెల 6న 28వ వార్షికోత్సవం - 28 ఏళ్ళుగా విభిన్న సేవల " స్వర్ణాంధ్ర"
- పేద విద్యార్థుల ఉన్నత చదువుకు "ఆర్థిక చేయూత"
- వితంతు, పేదల ఉపాధికి తోపుడు బండ్లు అందజేత-
- 28 ఏళ్లలో సేవలు అందుకున్న లబ్దిదారులు 21.6 లక్షలమంది





రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 4: రాష్ట్రంలో ప్రముఖ సేవా సంస్థగా వెలుగొందుతున్న స్వర్ణాంధ్ర సేవా సంస్థ తన సేవలను ప్రారంభించి.. 27వ మైలు రాయి దాటి 28వలోకి అడుగుపెడుతోంది. ఈ 28 ఏళ్ళలో విభిన్నమైన సేవా కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాలకు చేరువైన స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకుడు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు ఇటీవల ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఉన్నత విద్యను పూర్తి చేసేందుకు "ఆర్థిక చేయూత" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిగ్రీ, ఇంజినీరింగ్,మెడిసిన్ చదువుతున్న 10 మంది విద్యార్థులకు తమ వంతుగా ఏటా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. వారి చదువు పూర్తయ్యే వరకు ఏటా రూ.10 వేలు వంతున ఆర్థిక సాయం అందిస్తామని రాంబాబు ప్రకటించారు. ఇలా ఎప్పుడూ 10 మంది విద్యార్థులకు ఉన్నత చదువులకు స్వర్ణాంధ్ర ద్వారా ఆర్థిక సహాయం అందుతూ ఉంటుంది. అలాగే వితంతువులు, ఒంటరి మహిళలు, పేదల జీవనోపాధి కోసం తమ కాళ్ళమీద తాము ఆర్థికంగా నిలబడేలా చేయడానికి తోపుడు బండ్లు అందజేస్తున్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ అంటే వృద్ధులకు ఆశ్రయం కల్పించడం,ఆవసరార్థులకు నిత్యం అన్నదానం చేయడమే కాకుండా విద్య ద్వారా సమాజ ప్రగతికి, రాష్ట్ర,దేశాభివృద్ధిలో యువత భాగస్వాములయ్యే కార్యక్రమాలు చేపడుతుండటం అభినందనీయం. ఈ నెల 6న 28 వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు. 28 ఏళ్ళుగా సుమారు 21.6 లక్షల మంది అవసరార్థులు వివిధ రకాలుగా స్వర్ణాంధ్ర ద్వారా లబ్ది పొందడం గొప్ప విషయం. ప్రోజెక్టు వర్క్ లో భాగంగా ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో 4,500 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. 18,900 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి 720 మందికి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. అలాగే 680 మంది సంస్థ ద్వారా కుట్టు టీచర్ శిక్షణలో ఉత్తీర్ణులు కాగా వారిలో 45 మంది టీచరు ఉద్యోగాలు పొందడం స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఘనతే. ఇంత వరకు 1026 ఉచిత వైద్య శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి ఉచితంగా మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. వాల్ ఆఫ్ హ్యాపీనెస్ కార్యక్రమం ద్వారా 5 లక్షల మందికి దుస్తులు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం ద్వారా 100 మందికి ఆశ్రయం కల్పించడంతో పాటు రోజుకు 1000 మందికి ఉచిత అన్నదానం చేస్తున్నారు. వృద్ధులు, ఒంటరి జీవులకు, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడం, అన్నార్తుల వద్దకు వెళ్ళి అన్నదానం చేయడం, మహిళలకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడం, రోడ్డు పక్కన ఎండలో ఉండే చిరు వ్యాపారులకు గొడుగులు అందచేయడం, వికలాంగులకు, వృద్ధులకు వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు అందచేయడం, విద్యార్థినీ విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ లో భాగంగా కొన్ని వేల మందికి స్వచ్ఛంద సేవలో వాలంటీర్ ఇంటర్న్ షిప్ చేయించిన ఘనత కూడా నిర్వాహకులు గుబ్బల రాంబాబుదే. మహిళలకు టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్, మగ్గం కోర్సుల్లో శిక్షణ ఇప్పించి వారు స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేలా చేయడం స్వర్ణాంధ్ర సేవా సంస్థ తన బాధ్యతగా భావిస్తోంది. ఇప్పటికే వేలమంది మహిళలు ఈ సంస్థ ద్వారా శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందగలిగారంటే స్వర్ణాంధ్ర సేవలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఆరేళ్ళుగా (సుమారు 1900 రోజులకు పైగా) పుష్కరఘాట్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉచిత మొబైల్ అన్నదానం నిరాటంకంగా జరుగుతూనే ఉందంటే దానికి స్వర్ణాంధ్ర రాంబాబు మొక్కవోని దీక్ష, దక్షత కారణమని అంతా కొనియాడుతున్నారు. ఈ నెల 6 న లాలా చెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమంలో 28 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదానం, సేవా మూర్తులు, దాతలకు సత్కారం, వృద్ధులు, నిరాశ్రయులకు దుస్తులు పంపిణీ, మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు, వృద్ధులకు ట్రైసైకిళ్ళు, వితంతు, ఒంటరి మహిళలు, పేదల జీవనోపాధికి తోపుడు బండ్లు, రోడ్డుపక్కన చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేస్తున్నామని నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. దాతలు, వదాన్యుల సహకారం ఈ సంస్థకు ఎప్పుడూ ఉంటోందని రాంబాబు తెలిపారు.

## రంపయర్రంపాలెంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఆటగాళ్లతో కలిసి ఆడిన ఎస్సై పవన్ కుమార్



గోకవరం (మనసులో మాట), జనవరి 4 : గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి మెగా వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ 2 గోకవరం ఎస్సై పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి ఇలాంటి టోర్నమెంట్స్ ఏర్పాటు చేయడం ఎంతో శుభ సూచకమన్నారు. యువత తప్పుడు మార్గాల్లో కాకుండా ఇలాంటి ఆటలకు ప్రతి ఒక్కరూ సహకరించి సంక్రాంతి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జూదం వద్దు - సాంప్రదాయం ముద్దు అనే నినాదంతో అంబేద్కర్ యూత్ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని తమ పోలీసులు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఎవరైనా జూధాలు, గంజాయి ఎవరైనా కంటబడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. అనంతరం వాలీబాల్ మ్యాచ్ లో ఎస్సై పవన్ కుమార్ ఆడి టోర్నమెంట్ లో పాల్గొన్న జట్టులకు ఎంతో ఉత్సాహాన్ని నింపాలని కొద్దిసేపు ఆయన వాలీబాల్ ఎంతో ఉత్సాహంగా ఆడారు. ఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షుడు ఉంగరాల మణికంఠ, పెనుగొండ సత్యానందం, చింతపల్లి మహాలక్ష్మి, అంబేద్కర్ యూత్ గ్రామ పెద్దలు, ఆయా గ్రామాల పోటీదారులు తదితరులు పాల్గొన్నారు

## పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి భాష్యం ప్రవీణ్ తోనే సాధ్యం

### పగడాల కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు



పల్నాడు, జనవరి 4, (మనసులో మాట): పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి భాష్యం ప్రవీణ్ తోనే సాధ్యమవుతుందని పెదకూరపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఎర్రం శెట్టి రామకృష్ణ అన్నారు. బెల్లంకొండ అడ్డరోడ్డు సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పగడాల కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిల నడుమ కేక్ కట్ చేసి, ఆర్పాను, సెమీ అర్పాను విద్యార్థినులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి, విద్యార్థినులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ చదువుకునేటప్పుడు ఎన్నో ఇబ్బందులు పడ్డారని. అప్పుడు సరైన వసతులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారని ఎంతో కష్టపడి ఆ స్థాయి నుంచి ఈరోజు ఎమ్మెల్యే స్థాయికి వచ్చారన్నారు.కూటమి ప్రభుత్వం విద్యార్థినిలకు అన్ని వసతులు చదువుకోడానికి తగిన మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. విద్యార్థినిలు అందరూ చక్కగా చదువుకొని సరైన మార్గాన్ని ఎంచుకుంటూ ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు.పగడాల కన్స్ట్రక్షన్ చైర్మన్ పగడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయునిలు విద్యార్థినుల తల్లిదండ్రులకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎర్రశెట్టి రామకృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.భాష్యం ప్రవీణ్ ఇంత చిన్న వయసులో ఎమ్మెల్యే అయ్యి మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు, ఆయనలాంటి వారు 25 సంవత్సరాలు పాటు మనకి ఎమ్మెల్యేగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.,మన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఆయనతోనే సాధ్యమవుతుందని, పూర్వకాలంలో చదువుకోవాలంటే వీధిలైట్లు,కిరోసిన్ దీపాల వెలుతురులో చదువుకొని ఎంతమందో ఐఏఎస్, ఐపీఎస్ ఎ'తో ఉన్నతస్థాయిలో ఉన్నారని తెలిపారు.కానీ ఈ రోజుల్లో అలాంటి పరిస్థితులు మనకు లేవని,మనం ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా న్నారు. మనం ఏదైనా ఒక పనిని కష్టంతో కాకుండా ఇష్టంతో చేస్తే ఏదైనా సాధించవచ్చు అని , తలరాతను రాసేది బ్రహ్మదేవుడైతే మన జీవిత రాతను మార్చేది ఒక చదివే అని ఆయన అన్నారు. ఒక జిల్లాకి మొదటి పౌరుడు ఒక ఐఏఎస్ అధికారి అలానే ఎలక్షన్ అధికారేనని, ఒక ఐఏఎస్ అధికారి అని,అలానే రాజకీయ నాయకుడు ఒక జీవోను మాత్రమే పాస్ చేయగలడు ఆ జీవో ని తయారు చేసే వాడే ఒక ఐఏఎస్ అధికారి మాత్రమే చేయగలరన్నారు. ,ఒక సీఎం అయినా పీఎం అయినా ఎవరైనా వాళ్ళ వెనుక ఉండి నడిపించేది ఒక ఐఏఎస్ అధికారేనని, కావున అందరూ ఒక ఐఏఎస్ ఐపీఎస్ అవ్వాలని కోరుకుంటున్నా అని అన్నారు. రాష్ట్రం ఉన్నత స్థాయిలో ఉండాలంటే సరైన నాయకుడు, సరైన అధికారులు ఉన్నప్పుడు మాత్రమే ఆ రాష్ట్రం ఉన్నత స్థాయిలో ఉంటుందన్నారు, మన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మన రాష్ట్రం గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు,గౌరవ ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు.గత 79 సంవత్సరాలుగా వెలుతురు అంటే చూడని ప్రాంతాలకు విద్యుత్ సప్లై ఇచ్చి వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని నింపి అలానే ఆ గిరిజన ప్రాంతాలన్నింటినీ అనుసంధానం చేస్తూ రోడ్లు వేస్తూ ప్రజల కల్లలో పండగ వాతావరణాన్ని నింపుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ఒక నిజాయితీపరుడని, మన కూటము ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ఇప్పటి వరకు జీతం ఒక రూపాయి కూడా తీసుకోకుండా 46 మంది పేద విద్యార్థులకు ఆయన నియోజకవర్గమైన పిఠాపురంలో విద్యార్థులకు నెలకు 5000 చొప్పున అందిస్తున్నారని అలాంటి నాయకులు ఉండటం మన అదృష్టం అని జీవితంలో ఎదగాలనుకున్న ప్రతి ఒక్కరూ ఒక భాష్యం ప్రవీణ్ ని, పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.పగడాల కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ పగడాల హరీష్ మాట్లాడుతూ ముందుగా భాష్యం ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో వసతులు, ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. భాష్యం ప్రవీణ్ నాయకత్వంలోనే మన నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, కులమత బేధం లేకుండా అందరికీ సమాన న్యాయం చేకూరుతుందన్నారు. విద్యార్థినిలు అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రోత్సాహపరచారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయునులు,సొసైటీ డైరెక్టర్ మాదాసు అప్పారావు,నాగవరం సర్పంచ్ రామాంజనేయులు, నామాల బ్రహ్మానాయుడు, బైస్ వెంకటరావు, సైపుల్లా, సుభాని, నందిరాజుపాలెం మాజీ సర్పంచ్ మందలేని వెంకటేశ్వర్లు,జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,గాండ్ల పూర్ణ సయ్యద్, ఈసుబు, ఓర్చు రామకృష్ణ ,సయ్యద్ పెద్ద సైదా తదితరులు పాల్గొన్నారు.



### ఏలేశ్వరం దిబ్బలపాలెం రామాలయం వద్ద

## హిందూ సమ్మేళనం



ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 4.. ఏలేశ్వరం ఉప మండలాలకు హిందూ సమ్మేళనం కార్యక్రమం ఆర్ ఎస్ ఎస్ నాయకులు, బి జె పి నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సబాధ్యక్షులు గా బోనుమంతి శ్రీను , ముఖ్య అతిథిగా యోగి సిద్ధి రామయ్య స్వామిజి వారి ప్రధాన కర్త గౌరవ మోహన్ కృష్ణ గోదావరి విభాగ్ సహకార్యవాహ విశిష్ట అతిథి గా సమరసత సేవ ఫౌండేషన్ అధినేత చిలుకూరి రామ్ కుమార్ ఖండ్ కార్యవాహ ఏనుగు సుబ్రహ్మణ్యం , మజ్జి నాగ జగదీష్, రాఘవరావు ప్రధానాచార్య శిష్యమందిర్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడమైనది .ఈ యొక్క కార్యక్రమంలో కార్య నిర్వహణ ఉపాధ్యక్షులుగా పైలా బోసు, ఉమ్మిడి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులుగా గరిక నాగు, పైలా అయ్యప్ప బాధ్యత వహించియున్నారు . ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి హిందూయిజం కాపాడుకోవడానికి ప్రతి హిందువు కూడా తన వంతు సహకారం అందించాలని ఆర్ ఎస్ ఎస్ 100 సంవత్సరాలు కంప్లీట్ అయిన సందర్భంగా స్వామిజి పిలుపునివ్వడం జరిగింది. అలాగే మిగిలిన అతిథులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడి హిందూ ధర్మాన్ని కాపాడుకొని, హిందూయిజం ను చాటిచెప్పలి అని భక్తులకు ప్రసంగించారు . ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ సంఘ నాయకులు ముక్కు సుబ్రహ్మణ్యం యాళ్ళపు సూర్య నారాయణ ప్రముఖులను సన్మానించి హిందూ ధర్మాన్ని కాపాడాలని ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో రెడ్డి లోవరాజు రెడ్డి వరలక్ష్మి, గొల్లపూడి గణేష్ , రామకృష్ణ , పెద్దనాపల్లి మురళి పాల్గొన్నారు

### గుమ్మళ్ళదొడ్డిలో వెంకన్న ఆలయానికి

## పోటెత్తిన భక్తులు

### నూతన ఉపాధ్యాయుడు మురళీధర్ మొదటి జీతంతో భక్తులకు అన్నదానం



గోకవరం (మనసులో మాట), జనవరి 4 : గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి శ్రీవల్మీక వెంకటేశ్వరస్వామివారి ఆలయం శనివారం భక్తజనంతో కిక్కిరిసింది. స్వయంభు స్వామివారి ఆలయం కావడంతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి శనివారం ఆలయం వద్ద దాతలు, భక్తుల విరాళాలతో ధర్మకర్త పులగం కృష్ణ వారి కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా అచ్యుతాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి జగదీశ్వరరావు ప్రభావతీ దంపతులు వినోద్ కుమార్, మురళీధర్ వారి కుటుంబం ఆర్థిక సహకారంతో విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మురళీధర్ కు ఉపాధ్యాయ ఉద్యోగం రావడంతో ఆయన మొదటి నెల జీతంతో స్వామివారి ఆలయ వద్ద భక్తులకు విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పులగం కృష్ణ దాతల కుటుంబాన్ని స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు దాసరి తమ్మన్నదొర, తెలుగు రైతు మండల శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, నూతన ఉపాధ్యాయుని కుటుంబ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట.. వర్మ




పిఠాపురం, మనసులో మాట జనవరి 04: పిఠాపురం మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పర్యటించి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న పలువురు నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన ఈ ఆర్థిక సాయాన్ని వర్మ నేరుగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన పెద్దింటి శ్రావణి పైడితల్లికి రూ. 28,460/-, రూపాయలు మిడతాన సత్యవేణికి రూ. 39,378/- రూపాయలు, యాచలపు అప్పయ్యమ్మకు రూ. 39,378/- చొప్పున మొత్తం సుమారు లక్ష రూపాయల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ..నిరుపేదల ఆరోగ్యం బాగుండాలని, వైద్య ఖర్చుల భారం తగ్గించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి మాట ఇచ్చిన ప్రకారం ఇంటికి పెద్ద కొడుకుగా ఈ సాయం అందించారని కొనియాడారు. ఆపద సమయంలో అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి తిమ్మాపురం గ్రామ ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సకుమాళ్ళ గంగాధర్ రావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల అప్పారావు, యూనిట్ ఇంచార్జీ బర్ల అప్పన, గ్రామ కమిటీ ప్రెసిడెంట్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.